# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 15, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు


## 19లోగా ఓటరు జాబితాపై చర్యలు పూర్తికావాలి



2లో...

## నేడు మెడికల్ కళాశాల ప్రారంభం




2 లో..

వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న సిఎం కేసీఆర్

కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొననున్న మంత్రి కేటీఆర్

35 ఎకరాల్లో... 166 కోట్లతో ఆధునిక హంగులతో ఏర్పాటు

వంద సీట్లకు 90 మంది అడ్మిషన్

సిరిసిల్లలో ర్యాలీ... అంబేద్కర్ చౌరస్తాలో సభ

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాలను శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారు. జిల్లా కేంద్రమైన సిరిసిల్ల పట్టణ రెండవ బైపాస్ రోడ్డులో 35 ఎకరాల్లో 166 కోట్లతో ఆధునిక హంగులతో నిర్మించారు. సిరిసిల్ల మెడికల్ కళాశాలతో పాటు రాష్ట్రంలో మరో ఎనిమిది మెడికల్ కళాశాలలను కూడ సిఎం ప్రారంభిస్తున్నారు. వంద సీట్లకుగాను ఇప్పటికే 90 మంది విద్యార్థులు అడ్మిషన్‌లు తీసుకున్నారు.

## జమిలి ఎన్నికలొస్తే బిఆర్ఎస్ నేతలకు

# డిపాజిట్లు కూడా రావు



2లో...

కరీంనగర్ అసెంబ్లీకి పోటీ చేస్తా

గంగులతో కుమ్మక్కు కేవలం దుష్ప్రచారమే

రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్టు

విలేకర్ల సమావేశంలో ఎంపీ బండి సంజయ్

**కరీంనగర్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గం నుండే పోటీ చేస్తానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. గురువారం కరీంనగర్‌లోని తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.







# జమిలి ఎన్నికలొస్తే బిఆర్ఎస్ నేతలకు డిపాజిట్లు కూడా రావు



మొదటి పేజి తురువాయి..

మంత్రి గంగుల కమలాకర్‌తో కుమ్మక్కైనట్లు జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఆయన త్రోసిపుచ్చారు. కొంతమంది మూర్ఖులు కావాలని చేస్తున్న దుష్ప్రచారంలో భాగంగా మాత్రమే ఈ రాద్ధాంతం అన్నారు. దేశం కోసం, ధర్మం కోసం నిరంతరం ప్రజా సమస్యలపై కొట్లాడే వ్యక్తినే తప్ప కుమ్మక్కు రాజకీయాలు తనకు తెలియవని స్పష్టం చేశారు. తనపై దుష్ప్రచారం చేసే మూర్ఖులకు దమ్ముంటే తనతో నేరుగా కొట్లాడాలని సూచించారు. తాను పార్లమెంట్ సమావేశాలకు హాజరు కావడం, అమెరికా పర్యటనలో ఉండటం వల్లే కోర్టుకు హాజరు కాలేకపోయనని వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి దీక్షను భగ్నం చేసి కార్యకర్తలపై, పోలీసులు చేసిన దాడిని ఖండించారు. బీజేపీ చేస్తున్న దీక్షతో నిరుద్యోగులకు కేసీఆర్ సర్కార్ చేసిన మోసాల బండారం బయటపడుతుందనే భయంతోనే దీక్ష భగ్నం చేశారని తెలిపారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచి కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల పొట్టకొడుతోందన్నారు. ఉద్యోగులు రిటైర్డ్ అయితే బెన్ ఫిట్స్ ఇవ్వడానికి కూడా డబ్బులు లేకపోవడంతోనే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచారని ఆరోపించారు. భూములను అమ్మి జీతాలిచ్చే దుస్తితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రాన్ని 5.5 లక్షల కోట్ల అప్పుల పాలు చేశారన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వస్తే అప్పులెలా తీరుస్తారో సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్‌కు బీజేపీ అంటేనే భయం వేస్తోందని, అందుకే కాంగ్రెస్‌ను జాకీ పెట్టి లేపే కుట్ర చేస్తున్నడని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాదని, అందుకే అడ్డగోలు హామీలతో ఆ పార్టీ నేతలు ఆకట్టుకోవాలనుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కౌలు రైతుల గురించి ఎందుకు ఏ పార్టీ పట్టించుకోవడం లేదన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఎందుకు ఆదుకోవడం లేదని, కేసీఆర్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరాన్నరు. కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడం, మోసపూర్తి హామీలివ్వడం, కాంగ్రెస్ ఇమేజ్ పెంచడమే కేసీఆర్ పనిగా పెట్టుకున్నడే తప్ప, ప్రజల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఒవైసీ చెబితేనే సెప్టెంబర్ 17న తేదీన జాతీయ సమైక్యతా దినోత్సవంగా కేసీఆర్ ప్రకటించారని వాఖ్యానించారు. కేసీఆర్ సీఎం కాగానే నిజాం రాజు అరాచకాలన్నీ మర్చిపోయి ఆయన సమాధి వద్ద మోకరిల్లుతావా అని ప్రశ్నించారు. నిజాం ఆస్తులపై కేసీఆర్ దృష్టి పడిందని, అందుకే ఆయనను గొప్పోడిగా చిత్రీకరిస్తూ తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను విస్మరిస్తున్నాడన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరిపి తీరాల్సిందేనని, కేసీఆర్‌కు చేతగాకపోవడం వల్లే కేంద్రమే అధికారికంగా విమోచన దినోత్సవాలు నిర్వహిస్తోందన్నారు. జమిలి ఎన్నికలంటే బీఆర్ఎస్ నేతలకు భయమెందుకని ప్రశ్నించారు. జమిలీ ఎన్నికలొస్తే బీఆర్ఎస్ నేతలకు డిపాజిట్లు కూడా రావన్నారు. జమిలీ ఎన్నికలపై అధికారిక నిర్ణయం వెలువడకముందే ఎందుకంత తొందరని ప్రశ్నించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌తో కుమ్మక్కయ్యానని తనపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. నేను దేశం కోసం, ధర్మం కోసం ప్రజా సమస్యలపై నిరంతరం కొట్టడటమే తప్ప, కుమ్మక్కు రాజకీయాలు చేయనన్నానరు. కోర్టుకు హాజరయ్యే విషయంలో మూడుసార్లు వాయిదా కోరిన మాట వాస్తమవామని అన్నారు. కానీ పార్లమెంట్ సమావేశాల్లో ఉన్నప్పుడు, అమెరికాలో ఉన్నప్పుడు ఎలా కోర్టుకు ఎలా హాజరవుతానో తప్పుడు ఆరోపణలు చేసే వాళ్లు తెలపాలన్నారు. నోటికొచ్చినట్లు మాట్లాడేటోళ్లను పట్టించుకోనని తెలిపారు. ఎక్కడి నుండి పోటీ చేయాలనే విషయంలో తనకు క్లారిటీ ఉందన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా నిర్వహిస్తే, కరీంనగర్ అసెంబ్లీ నుండే పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. కరీంనగర్‌లో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు హేయనీయమని ఆరోపించారు. కరీంనగర్‌లో గంజాయి యువతను చిత్తు చేస్తున్నా పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదని, అధికార పార్టీ నేతలే గంజాయిని ఏరులై పారిస్తూ అడ్డగోలుగా సంపాదిస్తున్నారని విమర్శించారు. చిన్న చిన్న పిల్లలను కూడా గంజాయికి అలవాటు చేస్తే చూస్తూ ఊరుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలంతా దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తామన్నారు. గంజాయి అమ్మకాల్లో ఏ పార్టీ నాయకులున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అధికార పార్టీ నేతలు డబ్బులతో నాయకులను, ఓట్లను కొంటున్నారని అన్నారు. డబ్బులకు తాత్కాలికంగా అమ్ముడు పోయిన వాళ్లంతా త్వరలోనే వాస్తవాలు తెలుసుకుంటారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పు చేస్తే ఆయనపై చర్యలు తీసుకుంటే ఎవరికీ అభ్యంతరం లేదన్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందే. అయితే ఎఫ్ఐఆర్‌లో పేరు లేకపోయినప్పటికీ మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా ఉన్న నాయకుడిని అర్ధరాత్రి అరెస్ట్ చేయడం సరికాదన్నారు. కక్ష పూరితంగా అరెస్ట్ చేశారనే విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చంద్రబాబును ఆదరాబాదరాగా అరెస్ట్ చేయడంతో టీడీపీ ఇమేజ్ పెరిగిందని, పార్టీలతో సంబంధంలేని ప్రజలు కూడా చంద్రబాబు అరెస్టును తప్పు పడుతున్నారని తెలిపారు. వాస్తవాలు మాట్లాడితే తమను చంద్రబాబు ఏజెంట్ గానో, పవన్ ఏజెంట్ గానో ప్రచారం చేయడం వైఎస్సార్సీపీ నేతలకు అలవాటైందన్నారు. వైఎస్ఆర్ సీపీ నేతలు ఇకనైనా తమ తప్పులను సరిదిద్దుకుంటే ఆ పార్టీ గ్రాఫ్ ప్రజల్లో పెరుగుతుందన్నారు. యావత్ ప్రపంచం జీ 20 సదస్సు గురించి చర్చిస్తుంటే అదేరోజు చంద్రబాబు అరెస్ట్ చేయడంతో మీడియాను డైవర్ట్ అయిందన్నారు. తెలుగు ప్రజల జీ 20 సదస్సును చూడకుండా చేయడం బాధాకరమన్నారు. వైఎస్ఆర్ సీపీ అధికారం కోల్పోతే ఏర్పడబోయే ప్రభుత్వం, వాళ్ళని కూడా అరెస్ట్ చేసే అవకాశముందని జోస్యం చెప్పారు. తెలంగాణలో రాజకీయ పార్టీ నేతల మధ్య వైషమ్యాలు పెంచుతూ, శత్రువులుగా చూసే దుస్థితికి తీసుకువచ్చింది ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ అని అన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మెడికల్ కళాశాల ప్రారంభం

మొదటి పేజి తురువాయి..



వైద్య కళాశాల ఏర్పాటుతో జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందనున్నాయి. కళాశాల ఏర్పాటుతో సుమారు వంద మందికి పైగా వైద్యులు తమ సేవలను అందించనున్నారు. అన్ని రకాల రుగ్మతలకు వైద్యం అందించే అవకాశం ఏర్పడుతుంది. మంత్రి కెటిఆర్ ప్రత్యేక చొరవతో వంద పడకల ఆసుపత్రిని 300 పడకలకు పెంచడంతో పాటు మెడికల్ కళాశాలను మంజూరు చేయించి వేగంగా నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు. మెడికల్ కళాశాలను మూడు అంతస్తుల్లో నిర్మించారు. విద్యార్థుల వసతి గృహాలను సమీపంలోని సర్దాపూర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో తాత్కలికంగా ఏర్పాటు చేశారు. మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం బయోకెమిస్ట్రీ, అనాటమీ, ఫిజియోలాజీ తరగతులను నిర్వహిస్తారు. మూడు విబాగాల కోసం క్లినికల్ లెక్చర్ గ్యాలరీ, పరిశోదన కేంద్రాలు, గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ప్రారంబానికి సిద్దంగా ఉన్న మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఏర్పాట్లను పరిశీలించారు. సిఎం కెసిఆర్ చేతుల మీదుగా వర్చువల్ విదానంలో ప్రారంబించే కొత్త ప్రభుత్వ వైద్య కళాశాల తరగతుల ప్రారంబ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చేరే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయలన్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయలన్నారు. సిఎం ప్రారంబించే మెడికల్ కళాశాల ప్రారంబోత్సవంలో మంత్రి కెటిఆర్ పాల్గొంటారు. మద్యాహ్నం 12 గంటలకు మెడికల్ కశాళాల మంజూరి చేసినందుకు సెస్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు సిఎం కెసిఆర్ కృతజ్ఞత చెబుతూ నిర్వహించే ర్యాలో పాల్గొంటారు. మద్యాహ్నం 12.30 గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రసంగించనున్నారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున ప్రజలను తరలించే పనిలో పార్టీ నేతలు ఉన్నారు.

## 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు,మరో ముగ్గురిని ఓటరుగా నమోదు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.స్వీప్ కార్యక్రమంలో భాగంగా పోలీస్,జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్థానిక విరూపాక్ష గార్డెన్‌లో జిల్లాలోని కళాశాల విద్యార్దులకు యువత మంచి భవిత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పేరుతో పాటు మరో ముగ్గురి పేర్లను నమోదు చేయిస్తే బాలురు,బాలికలకు వేరువేరుగా ప్రశంసా పత్రాలను అందిస్తామని తెలిపారు.18 ఏళ్లు నిండిన యువత తమ పేర్లను ఓటరు జాబితాలో సమీపంలోని బూత్‌స్థాయి అదికారులు,ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా గాని నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి ఒకటి నాటికి 18 ఏళ్లు నిండిన వారు తమ పేరును నమోదు చేసుకోవడానికి భారత ఎన్నికల కమీషన్ ఆదేశాలు ఇచ్చిందని ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో కార్పొరేషన్ ఈడి కె.లక్ష్మినారాయణ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్, సహాయ నోడల్ అధికారి శ్రీనివాస్‌గౌడ్,డిఎస్పీ వెంకటస్వామి,ఆరె ఓ నారాయణ, ఎస్‌కెఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.అశోక్‌తో పాటు పలువురు వివిధ కళాశాలల యాజమాన్యం ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్ధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 19లోగా ఓటరు జాబితాపై చర్యలు పూర్తికావాలి

మొదటి పేజి తురువాయి..

**- బిఎల్‌ఓలు డోర్ టు డోర్ సర్వే ద్వారా ఓటర్ల ధృవీకరణ చేపట్టాలి**

**- జెండర్ రేషియా, పిడబ్ల్యుడి ఓటర్లను సమీక్షించుకోవాలి**

**- ప్రతి వేయి మందికి ఒకరి చొప్పున స్కృటిని అధికారిని నియమించడం జరిగింది**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** జిల్లాలో సెప్టెంబర్ 19లోగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తహసిల్దార్‌లను ఆదేశించారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరం నుండి ఓటర్ల నమోదు, సవరణలు తదితర అంశాలపై అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డిఓలు, తహసిల్దార్‌లకు దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో తుది ఓటరు జాబితా రూపొందించడంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయడానికి స్పెషల్ క్యాంపేయిన్‌లను నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం వారిగా 18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఓటర్లుగా గుర్తించబడాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ఓటరు జాబితా ఆధారంగా ప్రస్తుత జాబితాను సరిచూసుకోని గ్యాప్ లేకుండా చూడాలన్నారు. కోన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో 20 కన్నా తక్కువ నుండి సున్నా వరకు 18 సంవత్సరాలు పైబడిన నూతన ఓటర్లు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని, ఆ పోలింగన కేంద్రాలకు చెందిన ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు సమీక్షించుకోవాలని, డోర్ టు డోర్ సర్వే ద్వారా బిఎల్ఓలు ఓటర్ల వివరాలను సరిచూసుకోవాలని, జాబితాలో లేని వారి నుండి ఫామ్ -6 ద్వారా నమోదు చేయాలని తెలిపారు. స్పెషల్ క్యాంపెయిన్ ద్వారా వచ్చిన ఫామ్ 6, 7, 8ల ఫిజికల్ కాపీలను బిఎల్ఓలు తహసిల్దార్‌లకు అప్పగించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో 2020 నాటికి పదవ తరగతి పూర్తిచేసుకున్న వారి జాబితా ఆధారంగా పోలింగ్ కేంద్రం పరిధిలో ఉన్న నూతన ఓటర్ల



వివరాలను సరిచూసుకోవాలని, చదువుకోవడానికి వేరే ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను సైతం ఫామ్-6 ద్వారా నమోదు చేయాలన్నారు. అదేవిధంగా జిల్లాలో మహిళలు, పురుషుల ఓటర్ల వివరాలను కూడా సరిచూసుకోవాలని, దివ్యాంగుల పెన్షన్ పొందుతున్న వారి జాబితా ఆధారంగా పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్లుగా నమోదై ఉన్న వారందరికీ ఆయా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన చర్యలు చేపట్టాలని, అదే విధంగా జాబితాలో లేని వారిని ఫామ్-6 ద్వారా ఓటరు నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పొరపాటున తొలగించిన ఓటర్ల వివరాలను సరిచూడడానికి ప్రతి వెయిమందికి ఒక క్లస్టర్ అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉండే ఖచ్చితమైన తుది ఓటరు జాబితాను రూపొందించడంలో నిబద్దతతో విధులు నిర్వహించాలని, ఆలస్యత్వం వహిస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే వారందరిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ రెవెనూన లక్ష్మీ కిరణ్, ఇంచార్జ డిఆర్ఓ పవన్‌కుమార్, కలక్టరేట్ కలక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# రెండు మండల కేంద్రాలలో మూడు బ్రాండిషాపులలో దొంగతనం..

**- కేసులు నమోదు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



గ్రామాలలో దోపిడి దొంగలు దొంగతనాలు చేసే తీరుతెన్నులు మార్చుకున్నారు. తాళం వేసిన ఇండ్లలో దోపిడి చేయకుండా, ఒక్కసారిగా జమ్మికుంట మండల కేంద్రంలోని కొత్లపల్లి సిరి వైన్స్, ఇల్లందకుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న మారుతి వైన్స్, సాయినాథ్ వైన్స్‌లలో గురువారం రాత్రి 12.30 గంటల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు వైన్స్ షాపుల ఇంటి వెనుక తాళాలు పగులగొట్టి మూడు షాపులలో రెండు గంటల పాటు దోపిడి చేసారు. సిరి వైన్స్‌లో 12.30-1-00 ప్రాంతంలో తాళాలు పగులగొట్టి బ్రాండి షాపు కౌంటర్‌లోని 10వేల రూపాయల నగదును, షాపులోని 10వేల విలువ చేసే మందు బాటిళ్లను ఎత్తుకెళ్లినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.
ఇక్కడి నుండి రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇల్లందకుంట మండలంలోని రెండు వైన్ షాపులలో రాత్రి 1.30 ప్రాంతంలో రెండు షాపుల తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించి, ఒక షాపులో లక్ష 20వేల రూపాయల నగదు, 10వేల రూపాయల విలువ చేసే మందు బాటిళ్ల ఎత్తుకెళ్లగా, మరో షాపులు 70వేల రూపాయల నగదు, 50వేల విలువ చేసే ఫుల్ బాటిళ్ల, ఒక సెల్ ఫోన్ దొంగలు ఎత్తుకెళ్లినట్లు షాపు యజమానులు ఇటు జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లోను, అటు ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లోను ఫిర్యాదు చేయగా, పోలీసులు వచ్చి సంఘటన స్థలాలను పరిశీలించి కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ బి రమేష్, ఇల్లందకుంట ఎస్సై రాజ్‌కుమార్‌లు దర్యాప్తు చేస్తున్నారు.

**పోలీసుల నిఘా వైఫల్యం..**

హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గడిచిన నాలుగు మాసాల కాలంలో జరిగిన పలు దొంగతనాలకు పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పూట పెట్రోలింగ్ లేకపోవడం మూలంగానే దొంగతనాలు జరుగుతున్నాయని, ఆయా మండలాల ప్రజలు బాహటంగా ఆరోపణలు చేస్తున్నారు. గురువారం రాత్రి జరిగిన జమ్మికుంట, ఇల్లందకుంట మండల కేంద్రాలలో పోలీసుల గస్తీ లేకపోవడం మూలంగానే దూర ప్రాంతాల నుండి కొత్తగా వచ్చే వ్యక్తులు, దొంగతనాలు చేసే వ్యక్తులు, చేసే స్థలంలో రెక్కి




నిర్వహించనిదే.. దొంగతనానికి రారని ప్రజలు బాహటంగా అంటున్నారు. పోలీసులు కేవలం నిఘా నేత్రాలు (సీసీ కెమెరాలు) నమ్ముకుని శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నారని, ఆ సీసీ కెమెరాలు ఏ మేరకు పనిచేస్తున్నాయో.. ఎన్ని పనిచేస్తున్నాయో.. సంబంధిత పోలీస్ స్టేషన్‌ల అధికారులకు కూడా ఏ మేరకు తెలుసునో.. అని ప్రజలు అనుమనాలు వ్యక్తం చేస్తున్నారు. బ్రాండి షాపుల నిర్వాహకులు, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నిబంధనలను తుంగలో తొక్కి ఉదయం 10గంటల నుండి రాత్రి 10గంటల వరకు షాపులు తెరవల్సి ఉన్నప్పటికి, అర్ధరాత్రి దాక పలుచోట్ల అమ్మకాలు జరుపుతున్న, పరిమిట్ రూంలో మందు బాబులు మద్యం తాగుతున్న ఎక్సైజ్ శాఖ పోలీసులకు పట్టదు. సివిల్ పోలీసులకు గిట్టదని, ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికే జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో జరిగిన పలు దొంగతనాలు, ఇప్పటికే ట్రేస్ అవుట్ కాలేదని బాధితులు వాపోతున్నారు. పోలీసులు ఇప్పటికైనా ప్రజల ఆస్తులను కాపాడడం కోసం నిఘా పెంచాలని ఈ డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

# మల్యాలలో దారుణం... అక్రమ సంబంధం నేపథ్యంలో యువకుడు దారుణ హత్య

చందుర్తి, ప్రభాతవార్త.

అక్రమ సంబంధం నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన చందుర్తి మండలం మల్యాల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం, చందుర్తి సిఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండలం మల్యాలకు చెందిన పడిగెల నరేష్ (28) అనే యువకుడు ఐదేళ్ల క్రితం గల్ఫ్ దేశానికి ఉపాధి కోసం వలస వెళ్లి గత నెల ఆగస్టు 29న స్వగ్రామానికి తిరిగి వచ్చాడన్నారు. అదే గ్రామానికి చెందిన కొండూరి మల్లేశం అనే వ్యక్తి తన భార్యతో నరేష్ వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో ఐదేళ్ల క్రితం వివాదం చోటు చేసుకుంది. వివాదం సద్దు మణిగిన తర్వాత ఇరువురు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారన్నారు. ఇదిలా ఉండగా, మృతుడు నరేష్ ఐదేళ్ల తరువాత ఇటీవల గల్ఫ్ నుంచి తిరిగి వచ్చిన తరువాత కూడా తన భార్యతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడని తన బంధువుల ద్వారా మల్లేశం తెలుసుకున్నాడు. ఎలాగైనా నరేష్‌ను చంపాలనే ఆలోచనతో మల్లేశం గల్ఫ్ నుంచి రెండు లేదా మూడు రోజుల క్రితం ఇండియాకు తిరిగి వచ్చి రహస్యంగా ఎక్కడో ఉన్నట్లు తెలిసిందని అన్నారు. తన కుటుంబ సభ్యులతో కూడా స్వదేశానికి వచ్చిన విషయాన్ని తెలియజేయలేదు. సమయం కోసం వేచి చూసిన మల్లేశం బుధవారం రాత్రి తన భార్య ఉంటున్న ఇంటిలోకి నరేష్ ప్రవేశించిన సమాచారాన్ని మరో వ్యక్తి ద్వారా తెలుసుకొని కత్తితో దాడి చేసి చంపి పరారైనట్లు ప్రాథమికంగా తెలిసిందని సిఐ పేర్కొన్నారు. హత్యకు సహకరించిన ఇదే





గ్రామానికి చెందిన ముగ్గురు అనుమా నితులను పట్టుకొని విచారణ చేస్తున్నట్లు సిఐ తెలిపారు. మృతునికి తల్లి లక్ష్మి, ఇద్దరు సోదరీలు ఉన్నారు. తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు. వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఏది ఏమైనా అక్రమ సంబంధం నిండు ప్రాణాన్ని బలిగొంది. నరేష్ హత్యతో మల్యాల గ్రామంలో భయాందోళన నెలకొంది. యువకుడి శవంతో ధర్నా చేయవచ్చని ముందస్తు సమాచారంతో పోలీసులు మల్యాలలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# చోరీల కేసులో నిందితుల అరెస్టు

ధర్మపురి, ప్రభాతవార్త :

ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు మంచిర్యాల, వరంగల్ జిల్లాల్లోని పలు దేవాలయాల్లో చోరీకి పాల్పడుతున్న ఇరువురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు జగిత్యాల జిల్లా డిఎస్పీ వెంకటస్వామి తెలిపారు. ధర్మపురి పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి, చోరీకి పాల్పడిన నిందితులను ప్రవేపెట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ హనుమకొండలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన పాశం ప్రణీత్ అలియాస్ చింటూ, వడ్డేపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఉమర్ ఫరూక్‌లకు కలిసి గత కొంత కాలం నుండి పలు చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లి, శిక్ష ముగిసిన తర్వాత గత సంవత్సరం బయటికి వచ్చారని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో గల దేవాలయాలను టార్గెట్ చేస్తూ రాత్రి వేళల్లో చోరీకి పాల్పడి దేవాలయంలోని సొమ్మును ఎత్తుకెళ్లారని, కొద్దిరోజుల క్రితం ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్, రాయపట్నం గ్రామంలో గల దేవాలయాల్లో చోరీకి పాల్పడి డివిఆర్‌లను, నగలను ఎత్తుకవెళ్లారని తెలిపారు. బంగారు ఆభర ణాలను గుర్తు తెలియని వ్యక్తులను అమ్మేసి విలా సాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. అలాగే ద్విచక్ర వాహనాలను దొంగలించి వాటి సాయంతో దేవాలయాలతో పాటు తాళమున్న ఇండ్లలో చోరీకి పాల్పడి వాహనాలను దూర ప్రాంతాల్లో వదిలేసి వెళ్లిపోతారని తెలిపారు. గతంలో వీరిపై 21



కేసులు నమోదు అయ్యాయని, జైలుకు వెళ్లి తిరిగి వచ్చినప్పటికీ మళ్లీ దొంగతనాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాయపట్నం గ్రామంలో బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా సదరు నిందితులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా చోరికి సంబంధించిన వివరాలను ఒప్పుకున్నారని, వారి నుండి రెండు ద్విచక్ర వాహనాలను, కొంత నగదు, చిల్లర నాణేలు, 3 డివిఆర్‌లతో పాటు, చోరీ సమయంలో ఉపయోగించిన ఇనుప రాడ్‌ను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## గోస్కులపల్లెలో దొంగతనం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం గోస్కులపల్లి గ్రామంలో గురువారం పట్టపగలు రెండు ఇండ్లలో చోరీకి పాల్పడ్డారు. గుర్తు తెలియని దొంగలు గ్రామానికి చెందిన మర్రిపల్లి హనుమాన్లు, మర్రిపల్లి సత్యనారాయణ ఇండ్లలో ఏకకాలంలో చోరీకి పాల్పడ్డారు. హనుమాండ్లు ఇంట్లో 8 తులాల బంగారం, 30వేల నగదు, సత్యనారాయణ ఇంట్లో 4 తులాల బంగారం అపహరణకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలాన్నిచందుర్తి పోలీసులు సందర్శించి, దర్యాప్తు చేస్తున్నారు.

## గుండెపోటుతో ఒకరు మృతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన కందునూరి రాజు (36) అనే వ్యక్తి గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాజుకు బుధవారం ఛాతిలో నొప్పి రావడంతో గ్రామంలోని ఆర్ఎంపి వైద్యునికి చూపించగా, మెరుగైన వైద్యం చేయించుకోవాలని ఆయన సూచించగా, కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గుండె సంబంధిత పరీ క్షలు నిర్వహించుకోగా, అన్ని రిపోర్టులు నార్మల్‌గా ఉన్నాయని వైద్యులు తెలుపగా, ఆసుపత్రి నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా, కోర్టు చౌరస్తా వద్ద ఒక్కసారి ఛాతిలో నొప్పి రావడంతో మళ్లీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి, గుండె పోటుతో మృతి చెందాడని తెలిపారు. దీంతో ఆయనతోపాటు ఉన్న ఆయన భార్య రోధనలు మిన్నంటాయి. మృతునికి భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. రాజు మరణంతో కుటుంబంతోపాటు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గుండె పోటుతో కాంగ్రెస్ నాయకుడు మృతి

**- నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారుపాక రాజ మౌళి బుధవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. కాగా ఆయన భౌతిక కాయాన్ని కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతా రాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చాంద్ పాషాలు సందర్శించి, కాంగ్రెస్ పార్టీని కండువాను కప్పి నివాళి అర్పించారు. కుటుంబాన్ని ఓదార్చి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనగాని బల్లయ్య, వీరగోని సంతోష్, పింగిలి రవీందర్ రెడ్డి, సట్ల మొగిలి, భోగం విజయ్, బొనగాని మొగిలి, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంగెం వంశీ తదితరులున్నారు.

## అక్రమ ప్రైవేట్ వాహనాల తనిఖీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్టీసీ, రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టీసీ ఆదాయానికి గండి కొట్టే అక్రమ ప్రైవేట్ వాహనాలు తనిఖీని కోరుట్ల-రాయికల్, కోరుట్ల-జగిత్యాల రూట్లలో నిర్వహించి సరియైన ప్రతాలు లేని, పరిమితిని మించి ప్రయాణీకులకు తీసుకు వెళ్లుచున్న సుమారు 40వాహనాలను చెక్ చేసి 11వాహనాలను సీజ్ చేసి, సుమారు రూ. 2లక్షల జరిమానా విధించడం జరిగింది. సీజ్ చేసిన టాటా మ్యాజిక్, ఆటోలలో ప్రయాణీస్తున్న ప్రయాణీకులను సుమారుగా 30మంది వరకు రాయికల్, కోరుట్ల వైపు వెళ్తున్న బస్సులలో ఎక్కించి పంపారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రంజిత్, ఆర్టీసీ సిబ్బంది, డిపో మేనేజర్ విజయమాధురి, అసిస్టెంట్ మేనేజర్ జిపి.సింగ్‌నాయక్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ మహేందర్‌రెడ్డి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

**IN THER COURT OF SUBORDI-NATE JUDGE, AT: TAMBARAM**
**M.C.O.P.NO. 9 OF 2018**

Between:
**Ajay, S/o: Vimelson Prabu**
...Petitioner
Versus
**Regula Chiranjivi and another**
....Respondents

To
**Regula Chiranjivi, S/o: Rajaiah, No.8, Incline Colony, Godavarikhani, Karim Nagar, Telangana-505 211.**

Sir,
Please take notice that the Hon'ble Subordinate Judge, at: Tambaram was pleased to order notice to you in the above M.C.O.P.No.9 of 2018, returnable by **26-09-2023**. Kindly make yourself available in the above said Court on the said date at 10-15 a.m. either in person or through your representative failing which the matter will be heard and decided in your absence.

**D. Arun Kumar,**
**Advocate**
No.23/6, Rajagopalan Street,
W. Tambaram, Opp: National Theatre,
**Chennai-600045**

# అబద్ధాలు చెప్పం.. అభివృద్ధి చేసి చూపుతాం

-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
-వరాలు ఇచ్చే దేవుడు కేసీఆర్..
-రాబోయే ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల నియోజకవర్గం ప్రజలకు తాను అబద్ధాలు చెప్పమని, అభివృద్ధి చేసి చూపుతామని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో గృహలక్ష్మీ పథకం కింద లబ్దిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. భారతదేశంలో తెలంగాణ పథకాలు అమలులో ముందుందన్నారు. గత ప్రభుత్వాలు తమకు ఓటు వేయకుంటే పెన్షన్ ఆపేస్తామని బెదిరించేవారని, కానీ తమ ప్రభుత్వం నేరుగా అకౌంట్లలో డబ్బులు వేస్తున్నామన్నారు. గృహలక్ష్మీ పథకం నిరంతర ప్రక్రియని తప్పులు జరిగితే మరల దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గానికి 3వేల ఇండ్లు వస్తాయని, మరల మార్చి నెలలో లబ్దిదారులను ఎంపిక చేసి వారికి అందజేశామన్నారు. పట్టణ శివారులోని జంబిగద్దె ప్రాంతంలో ప్రజలకు ప్లాట్లు ఇచ్చేందుకు ప్లానింగ్ పూర్తి అయ్యిందని, 12వందల మంది దరఖాస్తులు చేసుకున్నారని, అందులో 8వందల మంది లబ్దిదారులను ఎంపిక చేసి, మిగిలిన వారికి సైతం మరో స్థలంలో స్థలాలు కేటాయించి, ఇండ్లు కట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అట్టి స్థలంలో జంబిగద్దెకు 8ఎకరాలు, క్రీడా ప్రాంగణానికి 5ఎకరాల స్థలంతో పాటూ బడి, గుడి కట్టుకొవడానికి కొంత స్థలం కేటాయించు న్నామన్నారు. వరాలు ఇచ్చే దేవుడు కేసీఆర్ అని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టబోతుందని, కోరుట్లలో తన కొడుకు కల్వకుంట్ల సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకంకు సంబంధించి పట్టణంలో 1038 దరఖాస్తులు స్వీకరించగా, అందులో 443మంది



లబ్దిదారులను ఎంపిక చేసి ధృవపత్రాలను అందించారు. బీసీ కార్పోరేషన్ కుల వృత్తులకు సంబంధించి రుణాలు రూ. లక్ష చొప్పున 8మంది లబ్దిదారులకు చెక్కులు, మైనార్టీ కార్పోరేషన్‌కు రూ. లక్ష చొప్పున 11మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, కోరుట్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, తహాశీల్దార్ కిషన్, మున్సిపల్ డిప్యూటీ డీఈఈ అభినయ్, టీపీఓ ప్రవీణ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్, ఆయా వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, లబ్దిదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కథలాపూర్ మండల గిరిజనులు

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని రాజారాం తండా, ఇప్పపల్లి, కలిగోట, తుర్తి గ్రామాల గిరిజనులు పోడు భూముల పట్టాల మంజూరీ కొరకు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌ను కలిశారు. స్పందించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ వినోద్‌కుమార్ సహకారంతో సీయం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పట్టాల మంజూరీ కొరకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎంజి. రెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు బొడ్డు బాలు, మార్కెట్ కమిటీ వైస్



చైర్మెన్‌సోమ దేవేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు సరోజసీతారాం, సరితరవి నాయక్, పిడుగు లావణ్యతిరుపతిరెడ్డి, వసంతనరేందర్‌లున్నారు.

## డోర్ టూ డోర్ ప్రచారం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని కలిగోట గ్రామంలో డోర్ టూ డోర్ ప్రజలతో కలియతిరిగి ప్రజల సమస్యలను ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ రైతు డిక్లరేషన్ విడుదల చేయగా వాటిని ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్ పోటీలో ఉంటున్నారని, ఈ వేములవాడలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక భారీ మెజార్జీతో గెలిపించడమే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జవ్వాజి చౌదరి, ఆకుల సంతోష్, లాడియా రాజేష్, ముద్రకోలా అనీల్, అంబటి రాధాకృష్ణ, మధు, సతీష్, గంగారెడ్డి, నవీన్, మహిపాల్, మనోజ్, ప్రవీణ్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ హిందీ భాష దినోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలోని సాయి జీనియస్ హైస్కూల్, స్థానిక సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల నిర్వాహకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హిందీ భాషను గుర్తించి భారతదేశం అధిక మంది మాట్లాడే భాషాగా గుర్తించి, భారతదేశానికి హిందీ భాష వల్ల ప్రయోజనాలు తెలిపారు. ఆ భాషను జాతీయ భాషగా గుర్తించి ఆ భాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. మన జాతీయ భాషగా పేరుగాంచిన హిందీ భాషకు సెప్టెంబర్ 14న ఒక ప్రత్యేకత ఉందని, సెప్టెంబర్ 14ను హిందీ దివాస్‌గా జరుపుకుంటామని, 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ భాషను అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల నిర్వాహకులు చౌకి రమేష్, నీలి శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ భారీ ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త

అంగన్‌వాడీ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక అంబేడ్కర్‌నగర్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో తమ కనీస హక్కుల కోసం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు, హెల్పర్లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పక్షాన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీలు హిమగిరి, భాగ్య, సునీత, వనిత, రాజమణి, విజయ, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నయీం, పెరుమాండ్ల సత్యనారాయణ, మహిపాల్‌రెడ్డి, నర్సయ్య, రిజ్వాన్, ముజిబిత్, జబ్బార్, సోహెల్, పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, పోతుగంటి శ్రీనివాస్, పీసరి నర్సయ్య, సంతు, వినోద్, రోహిత్, అమ్ము, నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఆర్థిక సహాయం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొసరి సతీష్ కుటుంబానికి అఖిల గాండ్ల మహిళా మణుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 22వేల రూపాయలు మృతుని పిల్లల పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, గురువారం బాండ్లను భార్య కొసరి వనితికు అందజేశారు. అదేవిధంగా వనితకు 2500 రూపాయల విలువజేసే బట్టలను అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సర్వ సుహాసినీ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాల్లు బొల్లెపల్లి అన్నపూర్ణ ఆధ్వర్యంలో విరాళాలను సేకరించడం జరిగిందని, సేకరించి, 22వేల రూపాయలను సతీష్ కూతుర్లు ఇద్దరిపై ఒక్కొక్కరికి 11వేల రూపాయల చొప్పున డిపాజిట్ చేసినట్లుతెలిపారు. కార్యక్రమంలో పోస్టుమాస్టర్‌రవి, కోసరి నవ్య పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామానికి చెందిన పంతంగి ఈశ్వరి గత కొన్ని నెలల క్రితం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందింది. కాగా మృతురాలి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ శాఖ అధ్వర్యంలో మంజూరైన రూ.6.30 లక్షల విలువగల చెక్కును కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవ్వలేని దద్దమ్మ కేసీఆర్

కోరుట్ల, ప్రభాతవార్త



ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవ్వలేని దద్దమ్మ కేసీఆర్ అని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అరెస్ట్ చేయడం సిగ్గు చేటని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి అన్నారు. కిషన్‌రెడ్డికి అరెస్ట్‌కు నిరసనగా స్థానిక బీజేపీ పక్షాన స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా పార్కులో శాంతియుతంగా 24గంటు నిరాహార దీక్ష చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేసి బీజేపీ కార్యాలయానికి తరలించారని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగ ఉపాధి, చూపలేని చేతకానీ బీఆర్ఎస్ సర్కార్ కిషన్‌రెడ్డిని టార్గెట్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి తిరుమలవాసు, పీసరి నర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, నాయకులు పోతుగంటి శ్రీనివాస్, కలాల సాయిచందు, రాజేందర్, ఆకుల రంజిత్, సాడిగె మహేష్, విజయ్, రాజేందర్, అనీల్, వెంకట్, అశోక్, జ్ఞానేశ్వర్, గంగాధర్, రంజిత్, శివ, శ్రావణ్, నారాయణరెడ్డి, వెంకటేష్, దుర్గా ప్రసాద్, నాగరాజు, అమృనాయక్, చాంద్‌పాషా, ప్రకాశ్, సంతు, సుదర్శన్, వినోద్, శ్రీను, ఆనంద్, రంజిత్, లవన్, రమణ, అమ్ము, వినోద్, వంశీ, అరవింద్, మహేష్, రాహుల్, మనీ, అజయ్, ప్రశాంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి .. అభివృద్ధి చేసి చూపిస్తా

## కాంగ్రెస్‌పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం సూరంపేట గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మాట ఇస్తే మడప తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ,2004లో ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పెన్షన్, ఆరోగ్యశ్రీ,రైతు రుణమాఫీ,విద్యార్ధులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాలను తీసుకు వచ్చింది.బిఆర్ఎస్ పార్టీ మాదిరిగా 2018లో రుణమాఫీ ప్రకటించి 2023లో మళ్లీ ఎన్నికలు వస్తున్న తరుణంలో రుణమాఫీ చేస్తున్నట్లు కాదు,కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తాం.ఇండ్లు నిర్మించుకుంటే ఎస్సీ,ఎస్టీలకు 6 లక్షలు,బిసిలకు 5 లక్షలు ముగ్గు పోసిన రోజే చెక్కును కాంగ్రెస్‌పార్టీ అందిస్తుంది.రాష్ట్రంలోని ప్రతి దళితుడు ఆత్మగౌరవంతో జీవించడానికి దళితబంధు పథకం కింద 12 లక్షల రూపాయలు అందజేస్తాం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చెలివేరి నారాయణ,గడ్డం చంద్రమోహన్‌రెడ్డి, దాసరి లక్ష్మణ్,గుర్రాల శంకరయ్య,జమల్పూరి రాజేంధర్,రాయమల్లు,నర్స య్య,జితేంధర్‌రెడ్డి,అశోక్,మంథని లతమల్లేశం,రాజన్న, శంకర్, మల్లయ్య, దేవయ్య, తిరుపతి,మహేంధర్, అంజయ్య,గంగయ్య,కర్ణాకర్,రామిడి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నాళ్,మేజర్,డిఎస్పీలకు కొవ్వొత్తులతో ఘన నివాళులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఉగ్రవాద దాడిలో వీర మరణం పొందిన కన్నాళ్,మేజర్,డిఎస్పీలకు కొవ్వొత్తులతో గురువారం భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో తహశీల్ చౌరస్తాలో ఉగ్రవాద దాడిలో వీర మరణం పొందిన సైనికులకు ఘన కొవ్వొత్తులతో నివాళులర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు.రిటైర్డ్ ఆర్టీ టి.రవి,భారత్ సురక్ష సమితి జగిత్యాల ప్రధాన కార్యదర్శి అక్కనపెల్లి కాశీనాథం,మాట్లాడుతూ నిన్న జమ్ము కాశ్మీర్‌లోని అనంత నాగులో జరిగినటువంటి ఉగ్రవాదులకు సైనికులకు జరిగినటువంటి కాల్పుల్లో భారత్ దేశ సైనికులు వీరమరణం పొందడం చాలా భాదాకరం అని వారి ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ఆ దేవుడు ఎల్లవేళలా తోడుండాలని,దేశానికి రైతు ఒక కన్ను అయితే జవాను రెండవ కన్ను లాంటిదని ఉగ్రవాదులు మన సైనికులను చంపడం పిరికిపంద చర్య అని అన్నారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం ఇలాంటి పుణరావృతం కాకుండా ఉగ్రముఖాలపై ఎదురుదాడి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో భారత్‌సురక్ష సమితి ఉపా ద్యాక్షులు బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిల్లా ఉపాధ్యాక్షులు వేముల పోచమల్లు,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,తునికి అంజయ్య,శీల గంగారాం, గాదాసు భూమయ్య,వేముల దేవరాజం,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్,నరేంధుల శ్రీనివాస్,కొలుగూరి ప్రసాద్,కొత్తకొండ బాలయ్య, భోగ దేవయ్య,బాసెట్టి దుబ్బరాజం, మహేష్, సంపత్‌రావు,బొందుకూరి శ్రీనివాస్,బడే శంకర్, బ్రాహ్మణపెల్లి రాజేంధర్,విశ్వ హిందూ పరిషత్ జగిత్యాల జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్,సిరిపురం గంగాధర్ పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో హింది దివాస్ వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో హిందీ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యల హరి చరణ్‌రావు మాట్లాడుతూ హిందీ దివాస్ లేదా జాతీయ హిందీ దినోత్సవం 1949లో భారత రాజ్యాంగ సభ ద్వారా హిందీని అధికారిక భాషగా స్వీకరించిన రోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న జరుపుకుంటారు.భారతదేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఈరోజున హింది దివాస్ జరుపుకోవాలని నిర్ణయించారు.భారత జాతీయోధ్యమంలో సాధరణ ప్రజలందరినీ ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆరోజుల్లో ఎంతగానో సహాయపడింది.అందుకే గాంధీజీ స్పూర్తితో 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని జాతీయ భాషగా గుర్తిస్తూ ఆ రోజుల్లో పొందుపరిచారు.అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 14వ తేదినా హిందీ భాష దినోత్సవం జరుపుకుంటారు.ప్రపంచంలోనే ఎక్కువగా మాట్లాడే భాషలలో హిందీ భాష రెండవది.మన అధికారిక భాష హింధీ దేవనాగరిక లిపి నుంచి రూపొందించబడింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రావు,మౌనికరావు,అజిత,హిందీ భాష పండితులు యూనిష్‌ఖాన్, శ్రీనివాస్,స్వరూప,పర్వీన్,రిజ్వాన,అనిల్‌కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పొలాల అమావాస్య పండగ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మున్నూరుకాపు రైతు సంఘం ఆధ్వర్యంలో శంకులపల్లి పటేల్ చౌరస్తా వద్ద రైతు విగ్రహాన్ని జోడెద్దుల విగ్రహాలను మంచినీళ్లతో శుభ్రపరిచి పూలమాలలతో అలంకరించి పూజ చేసి స్వీట్స్ పంపిణీ చేసి రైతులందరు పొలాల అమావాస్య పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తోట మల్లికార్జున్,కూతురు శేఖర్,మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్,వేములవాడ సత్రం,సిరిపురం రాజేశం,మున్నురుకాపు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లోజి అరుణ్‌కుమాం (ఫారెస్టు),మామిడి సాగర్,నలువాల తిరుపతి,రామిడి మల్లయ్య,ముద్దం రాజిరెడ్డి,ముద్దం వెంకటి,ముద్దం గంగారెడ్డి,జాజాల గంగన్న,పాద ం శంకర్,మున్నూరుకాపు రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీ నరసింహస్వామి దేవాలయాన్ని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి బుధవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అర్చకులు,వేదపండితులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాన్ని ఆయనకు అందించారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న స్వామివారి ప్రసాదాన్ని ఆయనకు అందించారు.ఈ సందర్భంగా ఆయన వెంట డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,ఎంపిపి చిట్టిబాబు,దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరిన ఎస్సీ వర్గీకరణ దీక్షలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పిఎస్,ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు గురువారం వరకు నాలుగవ రోజుకు చేరాయి.స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షలకు పలు సంఘాలు మద్దతు ప్రకటిస్తున్నాయి.ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో ఎవరికి నష్టం జరుగదన్నారు.ఎస్సీ వర్గీకరణ అందరూ అనుకూలమేనని అయినా బిజెపి పార్టీ వర్గీకరణపై చిత్తశుద్ధి చూపడం లేదన్నారు.ఈ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ఆమోదించాలని గంగారాం కోరారు.ఈ దీక్షలో జిల్లా కో కన్వీనర్ బెజ్జంకి సతీష్,ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్,నియోజకవర్గ ఇంచార్జీ బోనగిరి కిషన్,మెట్‌పల్లి డివిజన్ ఇంచార్జీ మోతె సుధాకర్,ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ దీకొండ మహేంధర్,బుగ్గారం మండల ఇంచార్జీ చిర్ర లక్ష్మణ్,సీనియర్ నాయకులు బోనగిరి లక్ష్మణ్,చొప్పదండి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్‌గా గంగాధర్ నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన బోయ పోతు గంగాధర్‌ను గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా నియమిం చిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల బిఆర్ ఎస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా నియమించిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు, నియామకానికి కృషి చేసిన జగిత్యాల జిల్లా ప్యాక్స్ చైర్మన్‌ల ఫోరం అధ్యక్షులు డా.రాజసుమన్‌రావు,జెడ్పిటిసి గొస్కుల జలేంధర్,ఎంపిపి నక్క శంకర్,ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ప్యాక్స్ చైర్మన్ చందోళి జివి మాధవ్‌రావు,పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కలిసికట్టుగా ఉండి ఎన్నికల్లో విజయం సాధించాలి

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల నియోకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కలిసి కట్టుగా ఉండి రాబోయే ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడానికి కృషి చేయాలని కర్ణాటకలోని సిరిగొప్ప నియోజకవర్గ ఎమె ్మల్యే, నిజామాబాద్ పార్లమెంట్ అబ్జర్వర్ బిఎం.నాగరాజు అన్నారు. పట్టణంలోని ముక్కాస్ నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని కోరుట్ల నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో సైతం సర్వేల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందన్నారు. కోరుట్ల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్టు కోసం 13మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. అభ్యర్థుల ఎన్నికల కోసం కమిటీలు సర్వేలు నిర్వహిస్తున్నాయని, సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క అభ్యర్థికి టికెట్టు దక్కినా మిగితా వారంతా కలిసి ముందుకు సాగుతూ ఆ అభ్యర్థి గెలుపుకు పాటుపడాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య గొడవ జరుగగా, కాంగ్రెస్ పెద్దలు జోక్యం చేసుకొని సర్దిచెప్పారు. ఈ కార ్యక్రమంలో నాయకులు జువ్వాడి నర్సింగరావు, కొమిరెడ్డి కరంచంద్, కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుంట్ల సుజిత్‌రావు, రుద్ర శ్రీనివాస్, షాకీర్, గడ్డం వెంకటేష్‌గౌడ్, వాకిటి సత్యంరెడ్డిలతో పాటూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఆరెస్ట్ నిరసిస్తూ బిజెపి ధర్నా

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఈనెల 13న ఇందిరాపార్క్ చౌక్ వద్ద చేపట్టిన 24గం.ల ఉపవాస దీక్షను పోలీసులు భగ్నం చేసి కిషన్‌రెడ్డిని ఆరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు గురువారం ధరా ్న చేపట్టారు. ఈ మేరకు పట్టణాధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి శాంతి యుతంగా ఉపవాస దీక్ష చేస్తే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు వచ్చి భగ్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీలకు నిరసన చేసే హక్కు లేదా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం తప్ప ముందుగానే అనుమతి తీసుకున్న గాని దీక్షకు అడుగుడుగునా అడ్డంకులేనా... ఈ ఉపావాస దీక్షతో శాంతి భద్రతలకు ఎమైనా భంగం కలిగిందా అని అడిగారు. ప్రశ్న పత్రాల లీకులకు అడ్డగా మారిన తెలంగాణ ప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేయకుండా ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ పరీక్ష నిర్వహణ ఎంతవరకు సబబు, లక్షలాది నిరుద్యోగ యువత ఆశలను వమ్ము చేసి కెసిఆర్ సర్కార్ తీరును నిలదీస్తూ చేపట్టిన దీక్షను భగ్నం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైం నాయకులు చెట్లపల్లి సుకేందర్‌గౌడ్, సాంబారి ప్రబాకర్, డా.జెఎన్.సునీత, ఆకుల లింగారెడ్డి, గుంటుక సదాశివం, యాదగిరి బాబు, దొనికెల నవీన్, గంప శ్రీనివాస్, విజయ్, బొడ్ల నరేష్, రమేష్‌యాదవ్, ఆర్మూర్ రంజిత్, కుడుకుల రఘు, శ్రీకాంత్, విజయ్, మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, వరలక్ష్మి, అనిల్‌గౌడ్, శ్రీనివాస్, జగన్, బొడ్ల నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో...

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఈనెల 13న ఇందిరాపార్క్ చౌక్ వద్ద చేపట్టిన 24గం.ల ఉపవాస దీక్షను పోలీసులు భగ్నం చేసి కిషన్‌రెడ్డిని ఆరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్ ఆద్వర్యంలో బిజెపి శ్రేణులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పందిరి నాగరాజు, శివరాత్రి అంజమ్మ, మండ స్వామి, రాజ్, దేవయ్య, ఎర్ర రాజ్, దేవయ్య, శ్రీనివాస్, వెంకటేష్, లక్ష్మారెడ్డి, సంగి సాయి, నరేంధర్, దశగౌడ్, జలపలి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐసిసి పరిశీలకుడు బిఎం నాగరాజుకు ఘన స్వాగతం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

నిజామాబాద్ పార్లమెంట్ కాన్స్టెన్సీ ఏఐసిసి పరిశీలకుడు బిఎం నాగరాజును మెట్‌పలి ్ల పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ టపాకాయలు పేల్చి గురువారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగరాజుకు మహిళలు హరతులతో ఆహ్వానించి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నాగరాజు స్వర్గీయ కొమొరెడ్డి రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు కొమొరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో జరుగుతున్న సమావేశాలలో భాగంగా బిఎం నాగరాజు ఈరోజు కోరుట్ల నియోజకవర్గానికి వచ్చారాని ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని ముక్కాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న సమావేశంలో పాల్గొంటారాని తెలిపారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ గెలుపు కోసం పార్టీ శ్రేణులను మరింత బలోపేతం చేస్తూతగు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిటి సత్యంరెడ్డి, ఎర్రోల్ల హన్మండ్లు యాదవ్,



యామ రాజయ్య, అల్లూరి లింగారెడ్డి, ఆశోక్, ఎండి రైస్, నర్సా రెడ్డి, ఆశోక్, గంగాధర్, భీమయ్య, ప్రసాద్, నరేష్, లక్ష్మారెడ్డి, హనుమంత్‌రెడ్డి, గంగాధర్, జాకీర్, శ్రీనివాస్, సిద్ధార్థ, నర్సయ్య, పెంట ప్రణయ్, బర్ల అర్జున్, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడిఏగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఏవో లావణ్య

### -ఘనంగా సన్మానించిన లయన్స్‌క్లబ్

మల్లాపూర్ - ప్రభాతవార్త :




మల్లాపూర్ మండల అగ్రికల్చర్ ఆధికారిణిగా విధులునిర్వహిస్తున్న లావణ్యకు మెట్‌పల్లి డివిజనల్ ఏడిఏగా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మల్లాపూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ మేరకు క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ మెట్‌పల్లి ఏడిఏగా బాధ్యతలు స్వీకరించి రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి అధికారిణిగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఏఈఓ గజానంద్, వంశీ, మోర సతీష్, పుప్పాల మహేష్, రామకిషన్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంధు పథకం చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బంధు పథకంలో భాగంగా బిసి బంధు పథకం లబ్ధిదారుడు మండలంలోని కొండ్రికర్ల గ్రామానికి చెందిన చిలివేరి జలంధర్‌కు రూ.ఒక లక్ష చెక్కుని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం అందజేశారు. కాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ కార్యకర్తలతో, పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, నాయకులు గడ్డం రాజరెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు గడ్డం రాంరెడ్డి, బిసి బంధు లబ్దిదారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడిని సన్మానించిన బిజెపి నాయకులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన మైలారపు రాంబాబును, అతని తండ్రి మైలారపు లింబాద్రిని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, నియోజకవర్గ నాయకులు సురభి నవీన్‌కుమార్ గురువారం శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కును నమోదు



చేసుకోవాలని ఎలిగేడు తహసీల్దార్ జై.స్వర్ణ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఫామ్ 6,7,08 దరఖాస్తులతో ఓటు హక్కు మార్పులు చేర్పులు ఈ నెల 19 వరకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో వేరు వేరు ప్రాంతాల్లో ఓటు హక్కు ఉన్న మరణించిన వారి పేరు మీద ఓటు హక్కు నమోదై ఉన్న బివల్లోలు విచారణ చేసి తీసివేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శైలజ రజితలతో పాటు బిఎల్వోలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న సర్పంచ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో రాష్ట్రస్థాయి లో ఎంపిక కావడంతో గురువారం టిఎస్ఐ పిఎఈర్‌డి లో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ చేతుల మీదుగా సుల్తాన్‌పూర్ సర్పంచ్ ఎ.వెంకటేశ్వరరావు అవార్డును అందుకున్నారు. అవార్డుతో పాటు 10 లక్షల రివార్డును అందజేశారు. వీరి వెంట డిఆర్డిఏ పిడి శ్రీదర్,జెడ్పి సీఈవో శ్రీనివాస్,డిపిఓ చంద్రమౌళి,ఎంపిడివో శ్రీనివాసమూర్తి,ఎంపివో అనిల్‌రెడ్డి, ఎస్‌బిఎం కోఆర్డినేటర్ రాఘువులు రేణుకలు ఉన్నారు.

## ఘనంగా జాతీయ భాష హిందీ 65వ దినోత్సవం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



జాతీయ భాష హిందీ 65వ దినోత్సవంను పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జాతీయ భాష హిందీ దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు, హిందీ ఉపాధ్యాయుడు, హిందీ సాహిత్య రత్న అల్లకట్టు సత్యనారాయణ మాట్లాడుతూ హిందీ ప్రపంచంలో ఎక్కువ మంది మాట్లాడుతున్నారాని, దేవ నగిరి లిపి, హిందీ భాష సుందరంగా ఉంటుందని తెలుగు, ఇంగ్లీష్ మాదిరిగా హిందీ కూడా అన్ని ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుండి బోధించాలని, హిందీ నేర్పాలని తెలిపారు. హిందీ ద్వారా భారతీయ భిన్నత్వంలో ఏకత్వం సాధించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేముల అనిల్, వనిత, శైలజ, విశ్వనాథ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల చదువులపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

**- సింగరేణికి సహకరిస్తున్నా పిల్లల భవిష్యత్తును పట్టించుకోరా...**

**- వాణి స్కూల్ యాజమాన్యానికి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు**

రామగిరి-ప్రభాతవార్త



రామగుండం రీజియన్ త్రీ ఏరియా పరిధి రామగిరి మండలం సెంటినరీకాలని లోని సింగరేణి సంస్థ నుంచి లీజుకు తీసుకోని నడిపిస్తున్న వాణి సెకండరీ పాఠశాలను గురువారం జెడ్పీ చైర్మన్ పుట్ట మధు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ నుండి లీజుకు తీసుకోని నడిపిస్తున్న వాణి సెకండరి పాఠశాలలో కనీస వసతులు లేకుండా విద్యార్థులను గాలికి వదిలేశారని ఆరోపించారు. అవగాహన లేకుండా పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పించడంలో వాణి స్కూల్ యాజమాన్యం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. సింగరేణి సంస్థ పరిధిలో ఓసీపీలు గనులు నడువడానికి తాము సంపూర్ణ సహకారం అందిస్తున్నా మా పిల్లల చదువులపై వాణి స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం చేయడం సహించరానిదన్నారు. సింగరేణి సంస్థ జిఎం లు స్థానికంగా ఉంటున్నా ఇక్కడి పాఠశాల నిర్వాహణపై దృష్టి సారించకపోవడం దురదృష్టకరమన్నారు. సంస్థ ఉత్పత్తి లాబాల మీద చూపించే శ్రద్ద ఉత్పత్తికి కారకులైన కార్మికుల పిల్లల భవిష్యత్ పై చూపించకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. సింగరేణి సంస్థ పరిధిలోని ప్రతిపక్ష పార్టీల నాయకులు కార్మికుల పిల్లల భవిష్యత్ గురించి ఆలోచన చేయకపోవడం, ఇంత జరుగుతున్న కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, ప్రతిపక్షాలు సింగరేణి సంస్థకు అమ్ముడు పోయాయా అని అన్నారు. ప్రతిపక్షాలు పదవులు, అధికారం, ఓట్ల కోసమే ఆరాట పడుతున్నారే తప్ప కార్మికుల పిల్లలకు మంచి చదువులు అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఎందుకు ఆలోచన చేయడం లేదని ఆయన అన్నారు. తాము అధికారంలో ఉన్నా కార్మికుల పిల్లల భవిష్యత్ ఆలోచన చేసి ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి వస్తోందన్నారు. నెల రోజుల్లోగా పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించేలా సింగరేణి సంస్థ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన, ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీబీకేఎస్ నాయకులు, ప్రజా ప్రతినిదులు, పేరేంట్స్ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను ప్రతీ ఒక్కరూ పాటించాలి

**- మచ్చుపేటలో వైద్య సిబ్బంది పర్యటన**

ముత్తారం, ప్రభాతవార్త.



గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతను ప్రతీ ఒక్కరూ పాటించాలని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సూచించారు. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో గురువారం వైద్య బృందం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో పర్యటించింది. సబ్ యూనిట్ ఆఫీసర్ తిరుపతయ్య, హెచ్ఇఓ నర్సింహా రెడ్డి, పిహెచ్ఎన్ లలిత, ఎఎన్ఎంలు శోభారాణి, పుష్పలత, ఎంఎల్‌హెచ్‌పి దీప్తి, ఆశాలు లత, కల్పన, రజిత, శశికళ గ్రామంలో రెండు టీములుగా విడిపోయి సందర్శించారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ నిల్వ ఉన్న నీటిని తొలగింపజేశారు. ఇంటి లోపల పైరత్రం స్ప్రే చేయించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా లేవా అని పరిశీలిస్తూ, సూచనలు చేశారు. అంతేగాకుండా గ్రామంలో 100 మందికి వైద్య పరీక్షలు చేసి, 11 మంది జ్వరపీడితులను గుర్తించి, వారి రక్త నమూనానాలను సేకరించి, ల్యాబ్‌కు పంపారు. అనంతరం గ్రామంలో దోమల మందును స్ప్రే చేయించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ వీరేశ్, పశుల శ్రీనివాస్ తదితరులున్నారు.

## నూతన వధూవరులకు మ్యారెజ్ సర్టిఫికెట్ అందజేత

గంగాధర ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాసారం గ్రామంలో సర్పంచ్ వేముల దామోదర్ గ్రామ నూతన వధువరులకు గ్రామ పంచాయితి కార్యాలయంలో మ్యారెజ్ సర్టిఫికెట్ అందించినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలకు ఈ సర్టిఫికెట్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తదితరులు పాల్గోన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన తాడూరి లక్ష్మి రాజమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు 24వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు బాధితురాలికి గురువారం చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో సింగల్ విండో మాజీ డైరెక్టర్ మెంగాని తిరుపతి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అడ్డూరి భాస్కర్, వార్డు సభ్యుడు తాడూరి కిషన్, అడ్డూరి మోహన్, చెనవేన కుమార్, ఉప్పు నాగరాజు, చిర్మచెట్టి నరేష్, అలువోజు రాజబాబు, పిల్లి ఓదెలు, కూస వెంకటేష్ తదితరులున్నారు.

## అర్హులైన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

జూలపల్లి, ప్రభాతవార్త :



అర్హులైన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి, ఈ మేరకు గురువారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బిఎల్‌వో లతో, తహసీల్దార్ బసీరుద్దీన్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ నెల 19వ తేదీ లోపు ఓటరుగా దరఖాస్తుకు నమోదు చేసుకోవాలని అన్నారు. జాబితాలో తమ పేర్లను 6,7,8 ప్రకారం తప్పుఒప్పులను సంబంధిత ఆధారాలతో సవరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంపత్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## కేసిఆర్ హామీలను వెంటనే అమలు చేయాలి

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామిలు ఇంటికో ఉద్యోగం అమలు చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ డిమాండ్ చాశారు. శాంతియితంగా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నిరాహార దీక్షను పోలీసులు అక్రమంగా అరెస్టును గురువారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం పట్టణ శాఖ అధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేసిఆర్ ఇచ్చినటువంటి హామిలను ఇంటికో ఉద్యోగం అని చెప్పి గద్ద నెక్కిన కేసిఆర్ ఉద్యోగుల ఉసునే మరిచి పోయినాడని అన్నారు. అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వనికి వ్యతిరేకంగా నిరహార దీక్షను నిరంకుశ పాలనను తలపించడం జరిగిందని అన్నారు. అరెస్టును ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరేష్, కొండ నరేష్, గాజుల వేణు, శ్రీను, సదానందం, సాయిరాం, విష్ణు, శ్రీనివాస్, రాజు, ప్రకాష్, శివశంకర్, శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఉద్యోగులంతా ధర్నాలు, సమ్మెలు చేసే పరిస్థితి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అది శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణలో ఉద్యోగుల సమస్యలు పరిష్కర కోసం ధర్నాలు, సమ్మెలు చేయవలసిన పరిస్థితి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్ అన్నారు. అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మెకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అది శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అది శ్రీనిఆవస్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ పేరు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల కష్టలను గాలికి వదిలేశారని అన్నారు. అంగన్‌వాడి ఉద్యోగుల చేస్తున్న సమ్మెకు ప్రజలందరు మద్దతు ప్రకటింస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా పేరు మార్చడం తప్ప ప్రజలకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. అరచేతిలో వైకుఠం చూపించి అధికారంలోకి వచ్చిన కేసిర్ పాలన గాలి కొదిల్చేస్తుండు అని అన్నారు. పిల్లల బాగోగుల తల్లిలా చూస్తున్న అంగన్‌వాడి ఉద్యోగులపై కేసిఆర్ కక్ష సాదింపు చర్యలు మానుకోవాలని అన్నారు. ఏ పనికైన అంగన్‌వాడి ఉద్యోగులు కావాలి వారి సమస్యలు ప్రభుత్వనికి పట్టించుకోవడం లేదని అన్నారు. సమస్యలపై పోరాటం రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వివరించి పోరాడుతాం అని అన్నారు. మంత్రి కేటిఆర్ సిరిసిల్ల పర్యటనలో భాగంగా వారి సమస్యలు పరిష్కరం కోసం వారితో చర్యలు జరుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మాజి డిసిసి అధ్యక్షుడు నాగుల సత్యానారయణ, మాజి పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ , సూర దేవరాజ్, అంగన్‌వాడి టీచర్‌లు చందన, మమత, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తారీఖే ఇంకా రాలే...

**- ఇమానాలు.. పమానాలు.. చేయించడం షురూ అయ్యాయి**

**- ఈటల ఇలాకాలో.. 200మంది బిజెపి నుండి బిఆర్ఎస్‌లో చేరిక**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కొద్ది నెలల్లో జరగబోయే అసె ంబ్లీ సాధారణ ఎన్నికలకు, ఇంకా ఎన్నికల కమీషన్ తారీఖే ఖరారు చేయలేదు.. యధావిధిగా జరుగుతాయో.. జమిలి ఎన్నికలు జరుగుతాయో... అని ఆయా రాజకీయ పార్టీల నేతలు తలలు పట్టుకుంటున్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఈటల రాజేందర్ ఇలాకాలో భారత రాష్ట్ర సమతి (బిఆర్ఎస్) పార్టీ అభ్యర్థిగా ప్రకటించబడ్డ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండల కేం ద్రాలలో, అటు గ్రామాలలో వాల్ రైటింగ్ పనులు పూర్తి అయిపోయి, గ్రామాగ్రామాన ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల బోర్డులు, బెలూన్లు, గాలిలో ఎగురవేసి, రోజుకు ఒక మండలం చొప్పున ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేస్తూ ఎన్నికల ప్రచారంలో విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ముందు వరుసలో నిలిచారు. గురువారం కమలాపూర్ మండలం గూడురు గ్రామంలో విశ్వబ్రాహ్మణ కూలానికి చెందిన కులస్తులు కుమారస్వామి బిజెపి నాయకుని ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో 200మంది చేరి కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా అందరూ గులాబి కండువాలు కప్పుకుని బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇంతటితో ఆగిపోలే.. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం రేపు జరగబోయే శాసనసభ ఎమ్మెల్యే అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డికి, పార్లమెంట్ సభ్యునిగా బోయినపల్లి వినోద్‌కుమార్‌లకే అందరం ఓటు వేస్తామని, ఏకగ్రీవంగా చేతులు చాచి, ప్రమాణాలు, ఇమానాలు చేయడంతో ఒక్కసారిగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల వేడి పుట్టినట్లయింది. ఎన్నికల షెడ్యూల్ రాకముందే ముందస్తు ప్రచారం మొదలుపెట్టిన పాడి కౌశిక్‌రెడ్డి గడిచిన సంవత్సర కాలంలో కొన్ని ఆటుపోట్లకు గురై, ప్రస్తుత ఈ తరుణంలో కూల్.. కూల్.. కౌశిక్‌రెడ్డిగా మారి పూర్తిగా రాజకీయ అవతారం ఎత్తాడు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో గ్రామాలలో, పట్టణాలలో ఉన్న బలమైన నాయకులను కార్యకర్తలను కౌశిక్‌రెడ్డి తనదైన రాజకీయ శైలిలో పావులు కదుపుతూ బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. కోపాతాపాలకు తావు లేకుండా, కౌశిక్‌రెడ్డి రాజీకయ ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో ఒక్కసారిగా నియోజకవర్గంలోని రాజీకయ పరిశీలకులు, విశ్లేషకులు అయోమయానికి గురవుతున్నారు. కౌశిక్‌రెడ్డి కూల్ కౌశిక్‌రెడ్డిగా ఇలాగే ఎన్నికల వరకు ఉంటే, ఆయన రాజకీయ భవిష్యత్తు మరో మాధిరిగా ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. ఏదిఎమైనప్పటికి గ్రామీణ ప్రాంతాలలో ఓట్ల కోసం ఇప్పటి నుండి ఇమానాలు.. పమానాలు చేయించుకోవడం చర్చనీయాంశంగా మారిపోయింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారయణ రావు, అంకటి సాంబయ్యతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు, సర్పంచులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్ర

**- కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు**

**- రైతు వ్యతిరేక పార్టీ బిజెపి-రైతు పక్షపాతి సిఎం కెసిఆర్**

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**





**గొల్లపల్లి,ప్రభాతవార్త :** ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్,బిజెపి పార్టీ నాయకుల మాటలు ప్రజలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట్, ఆత్మకూర్, లక్ష్మీపూర్ గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గురువారం మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఆయా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులను నమ్మవద్దని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నిరుద్యోగుల తరపున దొంగ దీక్షలు చేస్తూ, ముసలి కన్నీరు కారుస్తూ, ప్రజలను మభ్యపెడుతున్నారని, బిజెపి పరిపాలిస్తున్న 18 రాష్ట్రాల్లో రైతులను ఆదుకోలేని వారు మన రాష్ట్రంలో మాత్రమే ఆదుకుంటామనడం హస్యాస్పదమని, కేంద్రమంత్రి అమిత్‌షా రైతు రుణమాఫీ, సంక్షేమ పథకాలకు మేము వ్యతిరేకమని పార్లమెంట్ సాక్షిగా చెప్తూ ఉంటే కిషన్‌రెడ్డి మాత్రం రైతులకు అండగా ఉంటామనడం విడ్డూరంగా ఉందన్నారు. కర్ణాటకలో రైతులకు సహాయం చేయని కాంగ్రెస్ ప్రభుత్వం మన తెలంగాణలో రైతులను ఆదుకుంటామని రేవంత్‌రెడ్డి చెప్పడంపై మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ఒంటరి మహిళలకు, బిడి కార్మికులకు, వృద్దులకు, వికలాంగులకు, పించన్ ఇస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దేనని, రైతు పక్షపాతిగా తెలంగాణ ముఖ్యమంత్రి ఉంటే రైతు వ్యతిరేక విధానాలతో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని అన్నారు. 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, రైతుబంధు, రైతుభీమా తదితర పథకాల ద్వారా రైతులకు, ఆడబిడ్డలకు మేలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలేంధర్, ఎంపిపి నక్క శంకరయ్య, గొల్లపల్లి ప్యాక్స్ చైర్మన్ డా. రాజసుమన్‌రావు, చందోళి ప్యాక్స్ చైర్మన్ వెంకటరావు, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లెం రమేష్, పట్టణ అధ్యక్షులు పడాల జలేంధర్, బిఆర్ఎస్‌పార్టీ కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్, యూత్ కన్వీనర్ కిష్టంపేట రాంచందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్

**- కిషన్‌రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులను అన్నివిధాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ మోసం చేసిందని ఇందిరా పార్కువద్ద రాష్ట్ర అద్యక్షుడు కిషన్‌రెడ్డి ధర్నా చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కిషన్‌రెడ్డి అరెసు ్టకు నిరసనగా మంథనిలోని అంబేడ్కర్ చౌరస్తాలో సునిల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ రాష్ట్రంలోన నిరుద్యోగులకు ఇంటికోక ఉదో ్యగం ఇస్తామని అదేవిధంగా రూ.3,016 నిరుద్యోగ భృతి ఇస్తామని హామి ఇచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న ఎటువంటి చలనం లేదన్నారు. కెసిఆర్ కుటుంబంలో ఆయన కొడుకు కెటిఆర్, అల్లుడు హరీష్‌రావు, సంతోష్‌రాచు, కవితలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపి ఉద్యోగాలు ఇచ్చాడని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రజలకు ఉద్యోగాలు వద్దాఅని అయన అన్నారు. 9 సంవత ్సరాలు గడుస్తున్నను నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల ఆత్మహత్యలకు కెసిఆర్ భాద్యుడన్నారు. తెలంగాణ ఉధ్యమంలో ఇచ్చిన హామి మేరకు న్యాయం చేయాలని బిజెపి నాయకులు రాష్ట్ర అద్యక్షుడు ధర్నా చేస్త అక్రమంగా అరెస్టు చేయటం సిగ్గుచేటన్నారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి చూపటానికి ఇక్కడ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, జడ్పీ చైర్మన్ పుట్ట మదు పూర్తిగా విఫలమైయ్యారని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తామని ఆయన అన్నారు. దాదాపు గంటసేపు రాస్తారోకో చేయటంలో ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేష్, నాయకులు కొండపాక సత్య ప్రకాష్, రాజేందర్, కోరబోయిన మల్లికార్జున్‌పటేల్, చిలువేరి సతీష్, ఎడ్ల సదాశివ్, బూడిద రాజు, బూడిద తిరుపతితో పాటు పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్-2023 రాష్ట్ర గ్రామీణ అవార్డు

**- రాఘవపట్నం గ్రామానికి రావడం హర్షణీయం - గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య,సెక్రెటరీ కనకలక్ష్మి**

**గొల్లపల్లి,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి స్వచ్ఛ సర్వేక్షన్-2023 రాష్ట్ర గ్రామీణ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య, పంచాయతీ సెక్రెటరీ కనకలక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని సమీకృత సముదాయంలో స్వచ్ఛ సర్వేక్షన్-2023 రాష్ట్ర అవార్డులు గ్రామ పంచాయతీలకు ప్రధాన ఉత్సవం గురువారం జరుగగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామం రాష్ట్ర గ్రామీణ అవార్డుకు ఎంపిక కాగా అట్టి అవార్డును రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్బంగా సర్పంచ్ రాగం శంకరయ్య మాట్లాడుతూ మంత్రి కొప్పుల ఈశ్వర్ కృషి, పాలకవర్గం, సిబ్బంది కృషి, గ్రామంలోని ప్రజలు, యువకులు, తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా కాపాడుకోవడం, గ్రామ పంచాయతీ అభివృద్ధిలో ప్రాతినిత్యం అధికారులతోడ్పాటు కృషి ఎంతో ఉందని, అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. డిఆర్డీవో నరేష్, డిపివో దేవరాజ్, ఎంపిడివో నవీన్‌కుమార్, ఎంపివో సురేష్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య, పంచాయతీ కార్యదర్శి అయితరవేణి కనకలక్ష్మి, ఎస్బీఎం టీమ్ హరిణి, చిరంజీవి పాల్గొన్నారు.



# క్రీడలను క్రీడా స్ఫూర్తితో నిర్వహించుకోవాలి

**- క్రీడా పోటీలను ప్రారంభించిన జిఎం**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** క్రీడలను క్రీడా స్ఫూర్తితో నిర్వహించుకోవాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ అన్నారు. గురువారం యైటింక్లయిన్‌కాలనీలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 31వ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో భాగంగా డిపార్ట్‌మెంటల్ ఫుట్ బాల్ పోటీలకు జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలతో ఆరోగ్యవంతంగా జీవించేలా సింగరేణీయులు ముందడుగు వేయాలని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తమ దినచర్యలో భాగంగా రోజులో కనీసం ఒక గంట క్రీడా మైదానంలో ఏదో ఒక ఆటలో నిమగ్నం అయితే ప్రతీ ఒక్కరూ ఉత్సహంగా, ఉల్లాసంగా తయారవుతారని తెలిపారు. ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డివైపిఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జి.రవీందర్, బిఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షులు వి.కుమారస్వామి, హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షులు దావు రమేష్, సిఐటియు ఏరియా సెక్రటరీ యు.మొగిలి, ఐఎన్‌టియుసి నేత కృష్ణ తదితరులున్నారు.



# ఆర్విన్‌ట్రీ పాఠశాలలో ఘనంగా హిందీ దివాస్




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** మన జాతీయ భాషా హిందీ గొప్పదాన్ని వర్ణించడం అంతాఇంతా కాదు, దేశ స్వాతంత్ర్యకాంక్షను దేశమంతా రగిలించిన మన గొప్ప భాష హిందీ బాష అని, అందుకోసమే ఆర్విన్ ట్రీ పాఠశాలలో హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వేహించమని పాఠశాల చైర్మన్ బి.రమణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి పాల్గొని హిందీ భాష గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన హిందీ నాటికలు, పద్యాలు, విద్యార్థులు ఇచ్చిన ఉపన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం రమణరావు మాట్లాడుతూ.. విద్యార్థులంతా హిందీ భాషను నేర్చుకోవాలని, హిందీలో మాట్లాడితే మన మాతృభాషలో మాట్లాడిన అనుభూతి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులే ఉండబోరనే హామీ ఏమైంది?

- ఇతర రాష్ట్రాలతో పోల్చుకునే నీకు, అక్కడ ఎంతిస్తున్నరో తెల్వదా?
- బీజేపీ అధికారంలోకి రాగానే మ్యాచింగ్ గ్రాంట్‌ను విడుదల చేసి ఆదుకుంటాం
- ఎంపి బండి సంజయ్‌కుమార్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులే ఉండబోరని ప్రకటించిన కేసీఆర్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం బండి సంజయ్ కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల శిబిరం వద్దకు వెళ్ళి సంఘీభావం తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల మంది ఉద్యోగులు గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, ఏళ్ల తరబడి గొడ్డు చాకిరి చేస్తున్న కనీస వేతనాలు అమలు చేయకపోవడం బాధాకరం అన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇస్తున్న కనీస వేతనాలతో కుటుంబం ఎలా నడుస్తుందని, కేసీఆర్ నీ కుటుంబంలో అందరికీ ఉద్యోగాలిచ్చుకుని కోట్లు సంపాదిస్తున్నవు, మరి వీళ్లేం చేశారని, కేంద్రం ఇస్తున్న నిధులే రాష్ట్రం నుండి నయా పైసా ఇవ్వడం లేదని, మరి మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేసి ఆ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తే వచ్చే నష్టమేందని ప్రశ్నించారు. ఎన్నికలొస్తున్నాయని తెలిసి రెగ్యులరైజ్ చేస్తామని మోసపూర్తి హామీలిచ్చి మరోసారి కేసీఆర్ ఉద్యోగులను మోసం చేసినా ఆశ్చర్యం లేదని, జాగ్రత్తగా ఉడాలని, నీకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, లేని పక్షంలో వాళ్లు తలుచుకుంటే నీ పని ఔట్, వాళ్ళతో పెట్టుకుంటే అంతే అని హెచ్చరించారు. వెంటనే వాళ్లను విద్యాశాఖలో విలీనం చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని, రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులే ఉండబోరని ప్రకటించిన కేసీఆర్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

# గణేష్ నవరాత్రుత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

- వినాయక మండపాల నిర్వహకులు ఖచ్చితంగా పోలీసు శాఖ అనుమతి పొందాలి
- మండపాల వద్ద అసాంఘి కార్యకలాపాలు జరిపితే కఠిన చర్యలు
- పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రుత్స వాలను భక్తి శ్రద్ధలతో, ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ అన్నారు. ఈ సంవత్స రం వినాయక చవితి, నవ రాత్రులు, శోభాయాత్ర, మిలాద్ ఉన్ నబీ పండుగ జరుపుకోను సమయంలో ప్రజా క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో పండుగలు జరిగే విధంగా అన్ని కులాల మత పెద్దలతో జిల్లా కేంద్రంలోని మూన్ ఫంక్షన్ హాల్‌లో పెద్దపల్లి జోన్ పోలీసు శాఖ నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ పలు సూచనలు చేశారు. రాబోయే వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ వేడుకలను హిందూ, ముస్లింలు ఆనందోత్స వాల మధ్య జరుపుకోవాలని అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఎవరూ చేసి, సోషల్ మీడియాలో పుకార్లు సృష్టించిన అసత్య ప్రచార సందేశాలు పంపిన కఠిన చర్యలు తప్పవని సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. వినాయక మండపాల నిర్వహకులు ఖచ్చితంగా పోలీసు శాఖ అనుమతి పొందాలని అన్నారు. గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రతి గణేష్ మండలి వారు విధిగా పోలీసు శాఖ నుంచి ముందుగా ఆన్‌లైన్‌లో లింక్ ద్వారా దరఖాస్తు చేసి, అనుమతి తీసుకోవాలని తెలిపారు. విగ్రహాలను ప్రధాన రహదారులు, ప్రజలు తిరిగే రోడ్లపై, కాలి బాటలపైన ప్రతిష్టించరాదని, వాహనదారులకు, ప్రజలకు, ట్రాఫిక్‌కు ఎలాంటి అడ్డంకులు కలిగించవద్దని తెలిపారు. గణేష్ మండపాలలో తొమ్మిది రోజుల పాటు విద్యుత్ సరఫరాల కోసం సంబంధిత విద్యుత్ శాఖ ద్వారా అవసరమైన అనుమతులు తీసుకోవాలని, విద్యుత్ అధికారుల సూచనలు పాటిస్తూ అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన, నిబంధనలను అతిక్రమించినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, సిఐ అనిల్, జగదీష్, సత్యనారాయణ, చంద్రశేఖర్, ప్రమోద్ రావు, ప్రసాద్, ఎస్ఐలు మహేందర్, మల్లేష్‌తోపాటు శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వాస్తవాలు తెలుసుకొని విమర్శలు చేయాలి

- ప్రశ్నించే ముందు వాస్తవాలు తెలుసుకోవాలి - ఎమ్మెల్సీ కవితకు హితవు
- బిజెపిపై ఒక్క మాట మాట్లాడకపోవడం ఏమిటీ....?
- కుటుంబ పాలన గురించి మీరు మాకు పాఠాలు చెబుతున్నారా...?
- దళితులను సిఎం చేస్తానని కెసిఆర్ చెప్పింది నిజం కాదా....?
- చక్కెర కర్మాగారం పున:ప్రారంభిస్తామని చెప్పి మూసివేసింది నిజం కాదా..?
- మామిడి మార్కెట్ స్థలం ఏర్పాటు చేసింది కాంగ్రెస్
- యావర్‌రోడ్డు 40 ఫీట్ల నుండి 60 ఫీట్లకు పెంచాం - పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేసేటప్పుడు ఎమ్మెల్సీ కవిత వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో జగిత్యాలకు జీవన్‌రెడ్డి ఏం చేశారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించడాన్ని ఆయన తప్పుబట్టారు.ఎమ్మెల్సీ కవిత వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని,జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్లు వేశామని,తాగునీరు,విద్యుత్ సరఫరా సౌకర్యం కల్పించి,మౌలిక వసతులకు పెద్దపీట వేశామన్నారు.బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్న మామిడి మార్కెట్‌ను రైతుల కోసం 25 ఎకరాల్లో ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.ఎన్నికలు రాగానే యావర్‌రోడ్డు అంశం తెరపైకి తీసుకువస్తున్నారని,కాంగ్రెస్‌పాలనలో యావర్‌రోడ్డును 40 పీట్ల నుండి 60 ఫీట్లకు పెంచామని గుర్తు చేశారు.2017 జూన్ 30న జగిత్యాల అప్పటి మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ మంత్రి కెటిఆర్‌కు యావర్‌రోడ్డును 100 ఫీట్లకు పెంచాలని ప్రతిపాదన చేశామని,యావర్‌రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తే కాంగ్రెస్ పార్టీకి పేరువస్తుందనే అక్కసుతో అనుమతి ఇవ్వకుండా ఏడాదికాలం తొక్కిపెట్టారని,ఎన్నికల్లో యావర్‌రోడ్డు అంశాన్ని ఉపయోగించుకున్నారని అన్నారు.యావర్ రోడ్డు వెడల్పులో స్థలం కోల్పోతున్న వారికి సహాయం చెల్లించేందుకు నిధులు విడుదల చేయకుండ టిడిఆర్ తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు.బోర్నపెల్లి వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని 2014లో సిఎం కెసిఆర్‌కు విన్నవించుకోగా వంతెన మంజూరు చేయాలని సిఎం కెసిఆర్ సైతం పలు సందర్భాల్లో బోర్నపెల్లి వంతెన అంశాన్ని ప్రస్తావవించారని గుర్తు చేశారు. కుటుంబ పాలన గురించి మీరు నాకు పాఠాలు చెబుతున్నారా అని కవితను నిలదీశారు.2007లో నా తమ్ముడిని కనీసం కౌన్సిలర్‌గా కూడా పోటీకి అనుమతించలేదని గుర్తు చేశారు.వైఎస్సార్ హయాంలో విద్యుత్ పథకం ప్రవేశపెట్టారని,ప్రజల అవసరాల అనుగుణంగా 108,104 ప్రవేశపెట్టారని అన్నారు.పంట రుణాలు సకాలంలో చెల్లించిన వారికి రూ.5000 ప్రోత్సాహకం అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య,కాంగ్రెస్ జగిత్యాల రూరల్ మండలాధ్యాక్షుడు జున్ను రాజేంధర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ధర రమేష్‌బాబు,కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సిరాజోద్దీన్ మన్సూర్,ఎంపిపి మసర్తి రమేష్,చందా రాధాకిషన్,చాంద్‌పాషా,కాంగ్రెస్ జిల్లా కార్మిక శాఖ విభాగం అధ్యక్షులు బొల్లి శేఖర్,జిల్లా మత్స్య శాఖ విబాగం అధ్యక్షుడుతో పారపు రజనీకాంత్,ద్యావర శ్రీనివాస్,బండారు స్వామి,మామిడిపల్లి మహిపాల్,దూలూరి సాయి,వినయ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా మధు,తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అచీవర్స్ పాఠశాలలో
# ఘనంగా హిందీ దివాస్ వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీలో తమ భాషా నైపుణ్యాన్ని పాటలు, నాటికల ద్వారా వ్యక్తపరిచారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి మాట్లాడుతూ.. హిందీ భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు. హిందీ భాష యొక్క ఆవశ్యకకతను, మన జాతీయ భాషగా ప్రతి ఒక్కరూ దానిని నేర్చుకొని మాట్లాడవలసిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ, స్వీపర్ల
# సమ్మెకు మద్దతు తెలిపిన జయపాల్ రెడ్డి

- డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సమస్యలు పరిష్కరించాలని కార్మికులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న, మంత్రికి సోయిలేదని కాంగ్రెస్ నేత కొత్త జయపాల్ రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ ధర్నా ద్వారా నిరసన తెలియజేస్తున్న వివిధ కార్మిక సంఘాలకు ఆయన మద్దతు ప్రకటించారు. ఆయన ఆయా దీక్ష శిబిరాలను సందర్శించేందుకు రాగా ఆయా సంఘాల ప్రతినిధులు కొత్త జయపాల్‌రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం వారి సమస్యలను ఆయన అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులకు భరోసా కల్పించారు. సర్వశిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించి, మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా 22 వేల మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు పని చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రానుంది తమ కాంగ్రెస్ ప్రభుత్వమని, అధికారంలోకి వచ్చిన వెంటనే క్రమబద్దీకరిస్తామని భరోసా కల్పించారు. అంగన్వాడీ దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి, ప్రభుత్వ వివక్షను ఎత్తి చూపారు. ఎన్నో రోజుల నుండి హక్కుల కోసం పోరాటం చేస్తున్న అంగన్వాడీల సమస్యలు రాష్ట్ర మంత్రి పట్టించుకోకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడీల డిమాండ్‌లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి
# ఆరేపల్లి మోహన్ రాజీనామా

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ భారతీయ రాష్ట్ర సమితి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు కరీంనగర్ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019లో బీఆర్ఎస్ పార్టీలో చేరిన తాను అధిష్టానం చెప్పిన ప్రతి బాధ్యతను కూడా నెరవేర్చానన్నారు. హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో, కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేశానన్నారు. అధిష్టానం చెప్పిన పనిని విధేయతతో నెరవేర్చానని, అయితే మానకొండూరు ఎమ్మెల్యే వ్యవహార శైలిపై తాను పలుమార్లు అధిష్టానానికి ఫిర్యాదు చేశారని కూడా ఆరెపల్లి మోహన్ వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీలో పనిచేసే పరిస్థితులు లేనందున తాను పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆరెపల్లి మోహన్ ప్రకటించారు.



# గణపతి నవరాత్రి ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సహకరించాలి

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా, ఘనంగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి సహకరించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల గురించి ఉత్సవ కమిటీ ప్రతినిధులు, పోలీసు, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, మున్సిపల్ తదితర సంస్థల అధికారులతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తేనే భక్తులకు ఎలాంటి లోటు పాట్లు తలెత్తకుండా నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతుందని అన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణలో తలెత్తే సమస్యలు పరిష్కరించడానికి వీలుగా మున్సిపల్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని, అలాగే అన్ని శాఖల అధికారులు, సభ్యులుగా నైన్ మెన్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస రావు మాట్లాడారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, కల్వచర్ల క్రిష్ణవేణి, జనగామ కవిత సరోజిని, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, వంగ శ్రీనివాస్, నాయకులు తానిర్ది గోపాల్ రావు, కౌశిక హరి, దామెదర్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ కృపాబాయి, ఎడిఇ ట్రాన్స్ శ్రీనివాస్, సింగరేణి అధికారులు, ఎన్టీపీసీ అధికారులు, ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు, సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద్ రావు, టూటౌన్ సిఐ వేణుగోపాల్, రామగుండం సిఐ చంద్రశేఖర్, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్‌కుమార్, గణేష్ ఉత్సవ కమిటీ, విహెచ్‌పి ప్రతినిధులు, భజరంగ్ దళ్ నాయకులు, హిందూ వాహిని నాయకులు తదితరులున్నారు.

# గ్రామాలాభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

**-కనగర్తిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం**

**-డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు**

కోనరావుపేట, ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకుడు, ప్రముఖ వైద్యుడు చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. గురువారం కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయగా, దానిని వికాస్‌రావు దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తన వంతు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో వాటర్ ప్లాంట్స్, రెండు అంబు లెన్స్‌లను అందించా మన్నారు. ప్రతిమ హాస్పిటల్ ద్వారా ఎంతో మందికి ఉచిత వైద్యం అందించడం జరిగిందన్నారు. గ్రామస్తులే గ్రామ పంచాయతీ ద్వారా గ్రామ పంచాయతీ ద్వారా చిన్న చిన్న సమస్యలనుపరిష్కరించుకోవాలన్నారు. ప్రజలు దరూకుల,మతాలకు రాజకీయా లకతీ తంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు రావాల న్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కు కోవడానికి కుట్టు మిషన్లు అందించి ప్రోత్స హిమిస్తు న్నామన్నారు. యువత నైపుణ్య కేంద్రాలతో ఉపాధి అవకాశాలను పెంపొందించు కోవాల న్నారు. రైతులు వ్యవసాయానికి సాంకేతికతను



జోడించి అద్భుత ఫలితాలను సాధించాలన్నారు. ప్రభుత్వాలు రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు అందించాలన్నారరు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యహ్న భోజనం మాత్రమే అందిస్తున్నారని అన్నారు. వారికి మార్నింగ్ బ్రెక్ ఫాస్ట్ అందించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకవెల్లతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారత, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయ ముట్టడి

మల్యాల, ప్రభాత వార్త:



అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా గురు వారం మల్యాలలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్ట డించారు. ఈ సందర్భంగా తమ సమ స్యలను పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ సంద ర్భంగా తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సంబంధిత అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక



మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం లంబాడిపల్లి గ్రామానికి చెందిన పలువురు గురువారం గ్రామ సర్పంచ్ కట్కోరి తిరుపతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే శంకర్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇదిలా ఉండగా గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

## బిజెపి నాయకుల రాస్తారోకో

శంకరపట్నం, ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారిపై గురువారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టి జాతీయ రహదారిపై బైఠాయించి సిఎం కేసీఆర్‌కు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కేసీఆర్ విఫలమయ్యాడని, రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు, యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, హైదరాబాద్ పట్టణంలోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి నిరసన కార్యక్రమాన్ని చేపడితే ఈ నిరసన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుని అతని దీక్షను భగ్నం చేసినందుకు నిరసనగా రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పలకల రాజిరెడ్డి, మండల నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, సంపత్, దళిత మోర్చా మండల అధ్యక్షులు కనకం సాగర్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బిజిలి సారయ్య, నాయకులు శ్రీనివాస్, రాజిరెడ్డి, శ్రీకాంత్, సాయి, భాస్కర్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షకొండలో ఓటర్ అవగాహన ర్యాలీ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని వర్షకొండ గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో ఎలక్టోరల్ లిటరసి క్లబ్ విద్యార్థుల ఆధ్వర్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 100శాతం ఓటర్ నమోదు,తప్పని సరిగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు వేయాలని తెలుపుతూ గ్రామంలో ప్ల కార్డులతో ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు హెచ్ఎం గడ్డం శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పొనకంటి వెంకట్, ఉపసర్పంచ్ లక్ష్మణ్, నాయకులు దొంతుల తుకారాం, గ్రామస్థులుపాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిక

**- ఉప సర్పంచ్ తో పాటు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని రాజాపూర్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో ఆ గ్రామ ఉప సర్పంచ్ కురె ఓదెలు ఆధ్వర్యంలో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జీ డా. కవ్వంపల్లి సత్యనారాయణ హజరై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ.... తెలంగాణలో, భారత దేశంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వంట గ్యాస్ 500, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం కోసం 6 లక్షల రూపాయలతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందిస్తామన్నారు. మండలంలోని రాజాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కురె ఓదెలు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కుక్కల రాజమ్మ, చింత రెడ్డి సమ్మిరెడ్డి,చింతరెడ్డి రాజిరెడ్డి, మాతంగి స్వరూప, మాతంగి సమ్మయ్య, గద్దపాక మల్లారెడ్డి, కురె మల్లయ్య, తొట్ల సమ్మయ్య తో పాటు గ్రామానికి చెందిన సుమారు వివిధ పార్టీలకు చెందిన యువకులు, మహిళలు 200 మంది కాంగ్రెస్ పార్టీలోచేరడం అభినందనీయం అన్నారు. ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, మాజీ జడ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు మహమ్మద్ ఇసాముద్దిన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని హిందీ భాషా దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం ఉపాధ్యాయులు హిందీ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ రాజు మాట్లాడుతూ.... పాఠశాలలోని 7,8,9వ తరగతి విద్యార్థులకు హిందీ భాషా ప్రాముఖ్యత వివరించి, వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, పడాల సరేష్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గనుల ఉత్పత్తి లక్ష్యాల నిర్ణయం కోసం టార్గెట్ కమిటీ పర్యటన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రాబోయే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు సింగరేణిలోని వివిధ గనులు సాధించాల్సిన బొగ్గు ఉత్పత్తి, ఓబి తొలగింపు లక్ష్యాలను కార్పొరేట్ టార్గెట్ కమిటీ నిర్ణయిస్తుంది. గురువారం సింగరేణి ఆర్జీ 2 ఏరియా కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియా జీఎం ఎల్.వి.సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జీఎం సిపి అండ్ పి కార్పొరేట్ కమిటీ కన్వీనర్ జక్కం రమేష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు జీఎం ఓసిపిలు డివిఎస్ సూర్యనారాయణ రాజు, జీఎం సర్వే రవి, ఎజిఎం ఐఇ బి.రవి, ఎజిఎం ఇఅండ్ఎం మాచారయ్య, మెనేజర్ వినోద్ కుమార్, అడిషనల్ మెనేజర్ దిలీప్ కుమార్, ఏరియా ముఖ్య అధికారులతో ఓసిపి 3, వకీలుపల్లి గని ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించేందుకు సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను, బొగ్గు నాణ్యతను ఉత్పత్తి సాధించేందుకు అవసరమయ్యే యంత్రాలు, పని స్థలాలు, పరికరాలు, కావాల్సిన స్పేర్ పార్ట్స్ గురించి కూడా కమిటీ సభ్యులు క్షుణ్ణంగా చర్చించారు. అదేవిధంగా బొగ్గు ఉత్పత్తికి అవసరమైన భూసేకరణ, దాని కోసం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం మొదలు అంవాలపై చర్చించారు. ఈ సమావేశంలో వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటూజీఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీ క్రిష్ణ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం స్టోర్స్ సృజన్ మెహ్రా, ఏరియా సర్వే అధికారి బూక్య దేవాయి, ఇతర అధికారులు నర్సింగ రావు, చంద్రమౌళి, సదానందం, డి.రమేష్, రవి కిరణ్, వెంకట మోహన్, తిరుపతి రెడ్డి తదితరులున్నారు.



# అనుమతి లేని ఫ్లెక్సీ, హోర్డింగ్‌లను తొలగించాలని డిమాండ్

**- మున్సిపల్ కమీషనర్‌కు వినతి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు విచ్చలవిడిగా వెలిశాయని, అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనుమతి లేని ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను తొలగించాలని గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బొంతల రాజేష్ మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకొన్ని వందల సంఖ్యలో అనుమతి లేకుండా కొందరు నాయకులు ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను ఏర్పాటు చేసి, కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతున్నారని, హైవోల్టేజీ కరెంట్ వైర్ల కింద ఉన్నటువంటి హోర్డింగ్‌ల వల్ల గతంలో ఒకరు మృత్యువాత పడ్డారని, అలాంటి వాటిని కూడా తొలగించి, వేరే ప్రదేశంలో ఏర్పాటు చేసేలా చూడాలని, అదేవిధంగా రోడ్లపై తాత్కలికంగా ఏర్పాటు చేసే హోర్డింగ్‌ల వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందు, పై విషయాన్ని ఒక వినతి పత్రంగా రామగుండం కార ఒపరేషన్ కమీషనర్‌కు అందజేయడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించి వాటిపై పూర్తి విచారణ చేసి, అవసరమగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ వినతిఅందించిన వారిలో కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లపల్లి యుగేంధర్, రామగుండం నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దూళికట్ట సతీష్, యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కుడిదెల శివ, ఎన్ఎస్‌యుఐ నాయకులు దాసరి విజయ్, డివిజన్ అధ్యక్షులు సిరిపురం మహేష్, బిసి సెల్ నాయకులు రాపల్లి కార్తీక్, నాయకులు ఓంకార్ తదితరులున్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

**- బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధి సందరెల్లి గ్రామానికి చెందిన పెద్ది సమ్మక్క ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను గురువారం ఓబిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం, 5 లీటర్ల వంట నూనెను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బగ్గని మొగిలి, గ్రామ యువజన అధ్యక్షుడు పందుల రాజ్‌కుమార్, నాయకులు పెద్ది సమ్మయ్య, పర్శ ఓదెలు, పెద్ది లచ్చన్న, సోమిశెట్టి నారాయణ, యేలుపుల రమేష్, కొక్కు రాజేశం, చొప్పరి సురేష్, కటకం సది, కట్ల శేఖర్, యేటా రవీందర్, అల్లం రాజేశం, చిదార్ల కుమారస్వామి, బూడిద సుమాన్, అక్కపాక సతీష్, బూడిద సతీష్, కొలిపాక శంకర్, ఇటుకల రమేష్, గుడి వెనుక ప్రసాద్, దొమ్మటి రాజేందర్‌లు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసకావద్దు

పెగడపల్లి - ప్రభాతవార్త :



విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని పెగడపల్లి ప్రాథమిక వైద్యాధికారి నరేష్ అన్నారు. పెగడపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఆత్మహత్యలు, పోగాకు వాడకంపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకొని తల్లి తండ్రులకు కడుపుకోతను మిగిల్చవద్దన్నారు. శ్రమలు ప్రతి ఒక్కరికి వస్తాయని వాటిని పరిష్కరించేందుకు మార్గాలు ఎన్నుకోవాలని, మనో ధైర్యముతో ఎదుర్కోవాలన్నారు. పోగాకు వాడకం వలన కలిగే ఆనర్థాలు, క్యాన్సర్ గూర్చి అవగహన కల్పించారు. ఉన్నత చదువులు చదివి చెడు మార్గాలకు వెళ్లకుండా తల్లి తండ్రుల ఆశయాలను నేరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింగంపెల్లి లచ్చయ్య, వైద్యాధికారి రమ, సూపర్‌వైజర్లు డి. శ్రీనివాస్, జయశీల, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ముస్లీం మహిళలకు కుట్టుమిషన్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ శాఖ ,రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ముస్లీం మహిళలకు గురువారం మానకొండూర్ నియోజక వర్గ క్యాంపు కార్యాలయంలో సాంస్కృతి సారధి చైర్మన్ ,మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా కుట్టు మిషన్లను అం దించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ అద్యక్షులు పార్టీ జివి రామకృష్ణారావు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

# కిషన్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

చందుర్తి, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికమని చందుర్తి మండల బిజెపి అధ్యక్షుడు రాకేష్ అన్నారు. గురువారం చందుర్తి మండల కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించచి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి పట్టింపులేదని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్‌కు నిరుద్యోగులు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిలుచింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, నాయకులు కార్తీక్, పెరుక గంగరాజు, మర్రి మల్లేశం, గడికొప్పుల జీవన్, అంబాల శ్రీకాంత్, చింతకుంట సాగర్, మెంగని శ్రీనివాస్, పెరుక రంజిత్, అయోధ్య పర్శ రాములు, మేడిశెట్టి శ్రీహరి, సిరికొండ తిరుపతి, పిట్టల నరేష్, నితీష్ తదితరులున్నారు.

# మక్కాన్‌సింగ్‌కు మద్ధతు తెలిపిన మహిళలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రానున్న ఎన్నికల్లో రామగుండం నుంచి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గెలిపించుకోవడానికి పలు డివిజన్లకు చెందిన మహిళలు స్వచ్ఛందంగా మద్ధతు తెలిపారు. మద్ధతు తెలిపిన మహిళలతో గురువారం కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంత మంది మహిళలు రాజ్‌ఠాకూర్‌కు మద్ధతుగా నిలవడం చాలా సంతోషంగా ఉందనిఅన్నారు. రాజ్‌ఠాకూర్‌ను ఈ సారి రామగుండం నుంచి మనందరం కలిసి గెలిపించుకొని మన ప్రాంతంను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే చేసే అభివృద్ధి పనుల గురించి ఈ సందర్భంగా ఆమె వివరించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# నేడు ముత్తారంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు ముత్తారం మండల కేంద్రంలోని వెంకట లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ వినియోగదారుల సదస్సును (లోకల్ కోర్టు)ను ఏర్పాటు చేయనున్నట్లు టిఎస్ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్‌వి గోపాల చారి ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి, మంథని, ముత్తారం, కమాన్‌పూర్ మండలాల్లోని గ్రామాల విద్యుత్ వినియోగదారులతోపాటు ఎక్లాస్‌పూర్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ లోకల్ కోర్టు లోపాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చుటం, వోల్టేజీ హెచ్ తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకాని కన్న హెచ్చు మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు తదితర సమస్యలపై వినియోగదారులు వ్రాత పూర్వకంగా తమ ఫిర్యాదులను అందించాలని, ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు జరిగే ఈ కార్యక్రమంలో వినియోగదారులు పాల్గొని దరఖాస్తు చేసుకున్నట్లయితే ఆ దరఖాస్తులను స్వీకరించి, సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

# మళ్లీ అదరించండి ... ఇంకా అభివృద్ధి చేస్తా

**- కాంగ్రెస్ బిజెపి చేసింది ఏమి లేదు**

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:



నేను మీ స్థానిక బిడ్డనని రానున్న అసెంబ్లి ఎన్నికలల్లో మళ్లీ నన్ను ఆశీర్వదించండి ఇంకా అభివృద్ధి చేస్తానని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండలపరిధిలోని రాగంపేట గ్రామానికి ముదిరాజ్ సంఘ భవనం, యాదవకుల సంఘ భవనం, మహిళా సంఘ భవనానికి 13.20 లక్షల ప్రోసిడింగ్ పత్రాలను అందజేసి మాట్లాడారు. కేవలం ఎన్నికల సమయంలోనే వచ్చిపోయే నాయకుడని కానని, 24 గంటలు తమకు అందుబాటులో ఉంటానని అన్నారు.చావు నోట్లో తలపెట్టి బరిగిసి కొట్లాడి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. రాష్ట్రానికి కాంగ్రెస్, బిజేపిలు చేసింది ఏమి లేదని తెలిపారు. స్వరాష్ట్రంలో గడప గడపకు సంక్షేమం తెలంగాణ సర్కారుతోనే సాధ్యమైందని అన్నారు. మళ్లీ రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఇంకా ఎనలేని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగంపేట సర్పంచ్ మామిడి లత రాజేశం, సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్, మండల బిసి సెల్ అధ్యక్షులు కుందెల్ల బాలకిషన్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొమ్మరవేని భూమయ్య, మాజీ సర్పంచ్ బసరవేని లక్ష్మిరాజం, యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల రాజయ్య, మహిళా వివోఏలు విజయ, లత, అస్మా, గనికంటి అజిత, సంఘం సభ్యులు తమ్మనవేని లచ్చయ్య, మామిడి తిరుపతి, కొమురయ్య, భీమయ్య, రామ్‌లక్ష్మణ్, పలువురు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి ఆలయంలో హనుమాన్ చాలిసా పారాయణం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఉప ఆలయంగా ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి మండపంలో హనుమాన్ చాలిసా పారాయణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన హనుమాన్ చాలిసా పారాయణం 11 గంటల వరకు కొనసాగింది. జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు, హనుమాన్ సాయి భక్త భజన మండలి సభ్యులు పలువురు భక్తులు ఈ హనుమాన్ చాలిసా పారాయణంలో పాల్గొని హనుమాన్ చాలిసా పారాయణాన్ని పఠిస్తూ ఆంజనేయస్వామిని ప్రసన్నం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బావ్యం నవ్యకుమార్‌లు పూజ కార్యక్రమాలను నిర్వహిం చారు. అనంతరం మహిళలకు గాజులు, పసుపు, కుంకుమ సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ హనుమాన్ చిలాసా పారాయణాన్ని పఠించడం వల్ల భక్తులలో ఆత్మస్థైర్యం ధైర్యం కలుగుతుందని ఆ దేవుని కరుణ కటాక్షాలు వారిపై ఆ కుటుంబ సభ్యులపై ఉండి సకాలం మంచి జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# కిషన్ రెడ్డి అరెస్టుకు నిరసనగా గంగాధర బిజేపి ఆధ్వర్యంలోనిరసన

గంగాధర ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బిజేపి అధ్యక్షులు ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి నిరుద్యోగుల కోసం చేపట్టిన 24 గంటల ఉపవాస దీక్షను భగ్నం చేసిన పోలీసుల వైఖరికి నిరసనగా గంగాధరలో మండల బిజేపి శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాలుగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం, చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేని పరిస్థితిలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినటువంటి అన్ని ఉద్యోగాల పరీక్ష పేపర్లు లీకేజి జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులను బిఆర్ఎస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తుందే తప్ప వారి భవిష్యత్తునుతీర్చిదిద్దడం కోసం ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వడం లేదని అన్నారు. ఉద్యోగాల నియామకం కోసం ఎలాంటి ప్రణాళిక లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటమాడుతుందని ఈ సందర్భంగా అన్నారు. వేలాది మంది నిరుద్యోగులు తమ భవిష్యత్తు కోసం ప్రైవేటు కోచింగ్ సెంటర్‌లలో ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఉద్యోగాల నోటిఫికేషన్ వస్తుందో తెలియని పరిస్థితిలో నిరుద్యోగులు ఉన్నారని అన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులు అందరూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బిఆర్ఎస్‌పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశిధర్ రెడ్డి, జిల్లా ఎస్ దళితమోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్‌సాగర్, జిల్లా ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు మిట్ట మధు, జిల్లా బిజెవైఎం కార్యవర్గ సభ్యులు మోత శ్రీహరి, జిల్లా చేనేత జాయింట్ కన్వీనర్ శ్రీపతి రాజేంద్రప్రసాద్, జిల్లా కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యులు సుద్దాల రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గుండేటి మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి దాసరి ఆంజనేయులు, మండల కార్యదర్శి దళిత మోర్చా మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్, ఓబిసి మోర్చా అధ్యక్షులు మారుతి, బిజెవైఎం నాయకులు రోడ్డ అనిల్ రెడ్డి, రాచూరి అనిల్, బూత్ అధ్యక్షులు అజయ్, గోపి, సత్యనారాయణ, వొడ్నాల రాజు, అనిల్, బిజేపి సినియర్ నాయకులు హర్ష, రాజు, బిజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తీసుకోవాలి

**- గంగాధర ఎస్సై పుల్లా అభిలాష్**

గంగాధర ప్రభాతవార్త:

ఈనెల 18న వినాయక చవితి పండగ సందర్భంగా వినాయక మండప నిర్వహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలని గంగాధర ఎస్సై పుల్లా అభిలాష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ గ్రామాలలోని ఆయా వీధులలో గణపతిని ప్రతిష్టించుకునే సంఘాల వారు యూత్ సభ్యులు సంబందిత వెబ్‌సైట్‌లో గంగాధర పోలీసు వారిచే అనుమతి తీసుకోవాలని అన్నారు. అట్టి వెబ్‌సైట్‌లో సూచించిన వివరాలు పొందుపరిచి అనుమతిని ఆన్‌లైన్ ద్వారా తీసుకోవాలనిఅన్నారు. వినాయక ఉత్సవాలను నిర్వహించే సంఘాలు నిర్దేశించిన లింక్ ద్వారా విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రదేశము మొదలు నిమజ్జనం నిర్వహించే రోజు సమయం దారి వివరాలను పొందుపరచవల్సి ఉంటుందని అన్నారు. విగ్రహం ప్రతిష్టించే స్థలము సొంత దారులచే అనుమతి తీసుకున్న పత్రము జత పర్చాలని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించ కుండా రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.



# చొప్పదండి వార్త



# సినీ నటుడు ఆర్. నారాయణమూర్తిని కలిసిన గంగరాజు

చొప్పదండి ప్రభాతవార్త:



సిని దర్శక నిర్మాత నటుడు సామాజిక కర్త ఆర్. నారాయణమూర్తిని చొప్పదండి ఆరవ వార్డు కౌన్సిలర్ జిల్లా కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు కరీంనగర్‌లో కలిశారు. ఈ మేరకు ఆర్. నారాయణమూర్తి దర్శకత్వంలో చిత్రికరిస్తున్న యూనివర్సిటీ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా కరీంనగర్ నగరంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో సినిమా ప్రమోషన్ నిర్వహించగా ఆయన కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ మేడ వెంకట వరప్రసాద్, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, ఎస్వీజేసి కళాశాల డైరెక్టర్ జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ ఇంచార్జీ సింహచలం హరికృష్ణ, కళాశాల డైరెక్టర్ కోర హైస్కూల్ ఇంచార్జీ వంగల సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో ఘనంగా హిందీ దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:




పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఎ. శరత్‌బాబు అధ్యక్షతన హిందీ ఉపాన్యాసకులు ఎల్. కనుకయ్య ఆధ్వర్యంలో హిందీ బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా, హిందీ బాషా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. హిందీ ఒక సరళ బాషా, మధుర బాషా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాన్యాసకులు ఎ. లక్ష్మణ్ కుమార్, ఎ. శ్రీనివాస్, డి. రాజశేఖర్, డి. మనోహరస్వామి, జె. రాజేందర్ రెడ్డి, ఎ. ఐలయ్య, ఎ. శ్రీనివాస్, కొండయ్య, కె. రాజమౌళి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె. సబితరాణి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# పెయింటర్స్, పిఒపి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త:

మెట్‌పల్లి పెయింటర్స్,పిఒపి వర్కర్స్ యూనియన్ సభ్యుడు మంత్రి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సంఘసభ్యుడైన మృతుని కుటుంబానికి అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రూ.10వేలను అధ్యక్షుడు ఏశమేని గణేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడుజనగాం రమేష్, సభ్యులు మనోహర్, శ్రావణ్, ఎస్కే గౌస్, షేక్ సోను, గడ్డం రమేష్, రాజశేఖర్, కర్ణాకర్, వినయ్, కృష్ణ, అనిల్, శ్రీనివాస్, సంపత్, గుంటుక ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

వేములవాడ, (ప్రభాతవార్త).

గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలందరికీ వైద్యం అందించాలన్నదే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహా రావు అన్నారు. వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నర్సింహా రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ వర్చువల్‌గా, మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా శుక్రవారం సిరిసిల్లలో ప్రారంభించబోయే మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతోపాటు సామాన్య ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో ఐదు మెడికల్ కళాశాలలు, 850 సీట్లు ఉంటే, రాష్ట్రం సాధించుకున్న పదేళ్లలో 27 కొత్త మెడికల్ కళాశాలలు కేంద్ర ప్రభుత్వ ఈఎస్ఐ ఆసుపత్రి, ఇతర రాష్ట్రా వారి సీట్లతో కలిపి మొత్తం 3840 సీట్లు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా రాష్ట్రంలోని గడప గడపకు ఒక డాక్టర్ తయారయ్యే అవకాశం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల అనుమతిచ్చిన



మెడికల్ కళాశాలల్లో 43శాతం తెలంగాణ రాష్ట్రానివే కావడం గర్వకారణమని తెలిపారు. ప్రైవేట్ కళాశాలల్లోనూ 85శాతం కన్వీనర్ కోటా సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే కేటాయించడం సువర్ణ అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, నియోజక వర్గంలోని ఇతర ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

## కిషన్ రెడ్డి అరెస్ట్ నిరసిస్తూ బిజెపి నిరసన

వేములవాడ, (ప్రభాతవార్త).



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఒక రోజు నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో ఆయనను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ వేములవాడ బిజెపి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ చౌక్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసే నిరసనలకు బిఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ఇస్తూ బిజెపి చేసే నిరసనలను అడ్డుకొని అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. రాష్ట్రంలో వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంటి మహేష్ తదితరులున్నారు.

## పద్మశాలి జిల్లా అధ్యక్షుడికి ఘన స్వాగతం

సుల్తానాబాద్, (ప్రభాతవార్త).

పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి దంపతులు విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి రావడంతో పద్మశాలి శ్రేణులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. గురువారం మండల కేంద్రంలోని శాస్త్రి నగర్‌లో రామ్మూర్తి దంపతులకు స్వాగతం పలికికి బాణా సంచా పేల్చి బొకే శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పద్మశాలి నేతలు మాట్లాడుతూ జిల్లాలోని పద్మశాలీల ఐక్యత కోసం నిర్విరామ కృషి చేస్తూ అమెరికాలో ఉన్న పద్మశాలి శ్రేణులు అందరినీ ఏక తాటిపైకి తీసుకు వచ్చేందుకు కృషి చేసి, రానున్న రోజుల్లో పద్మశాలీలు అందరూ ఐక్యంగా ఉండి, పద్మశాలీల ఔన్నత్యాన్ని చాటి ఐక్యంగా ఉండి, తమ హక్కులు సాధించుకోవాలని అన్నారు. నిర్విరామ కృషి చేస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు చీకట్ల కొండయ్య, స్వతంత్ర కుమార్, గుండా మురళీ, పెగడ చందు, సామల హరికిష్ణ, రాజేంద్ర ప్రసాద్, కొండ సత్యనారాయణ, మెరుగు వెంకటేష్, రమణ, ఎల్లె రాజు, ఆంజనేయులు, సాయిరి పద్మ, బిక్షపతితోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు, పలువురు పాల్గొన్నారు.

## జోరుగా డిటిఎఫ్ సభ్యత్వ నమోదు

వేములవాడ, (ప్రభాతవార్త).



వేములవాడ రూరల్, అర్బన్ గ్రామాలలో డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు జోరుగా సాగుతోంది. వేములవాడ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీల్లో ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించాలని కోరారు. ఐఆర్‌ను ప్రకటించి పిఆర్‌సి కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డిఎ, ఇతర సర్వీస్‌సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి నాయకులు వంగ తిరుపతి, చక్రపాణి, దశరథం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ సభను విజయవంతం చేయాలి

వేములవాడ, (ప్రభాతవార్త).



ఈ నెల 17వ తేదీన తుక్కుగూడలో జరిగే సోనియా గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా ప్రతీ ఒక్క కార్యకర్త సభను విజయవంతం చేయాలని కోరారు. కెసిఆర్ కుటుంబ పాలనను అంతమొందించడానికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని పార్టీ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి వాసికి ఓయూ డాక్టరేట్ అవార్డు

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

వ్యవసాయ కుటుంబానికి చెందిన గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మ్యాద వంశీధర్‌కు ఉస్మానియా యునివర్సిటీ పిహెచ్‌డీ అవార్డు దక్కింది. వాణిజ్య విభాగంలో ఓయూ అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో వ్యవసాయంలో కలిగే నష్టాలు మరియు నష్ట నివారణ వ్యూహాలపై రైతుల అవగాహన ఏ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి గ్రంధాలు సమర్పించినందుకుగాను ఉస్మానియా పిహెచ్‌డీ పట్టాను ప్రధానం చేశారు.



## దోచి దాచుకోవడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి

కొత్తపల్లి రాజుపేటలలో జెండా పండుగ

పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిక

గంభీరావుపేట, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రానికి కావలా కుక్కలా ఉంటానన్న కెసిఆర్ గద్దెనెక్కిన అనంతరం రాష్ట్రాన్ని తన కబంధహస్తాలలో పెట్టుకుని దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి ఆరోపించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో గురువారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి, రాజుపేట గ్రామాలలో నిర్వహించిన కాంగ్రెస్ జెండా పండుల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెటిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో ఎక్కడ తేని విధంగా అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకోవడం తప్ప అచరణతో ఎక్కడ కనిపించడంలేదని ఎద్దేవ చేశారు. కేవలం తన అనుచర గణాన్ని దోచుకోవడానికి ప్రజల మీదకు దండయాత్రలా పంపించడమే జరుగుతుందన్నారు. పక్కన ఉన్న తొమ్మిదవ ప్యాకేజీ కింద ఉన్న ఎగువ మానేరు పనులు పూర్తి కాలేదు కాని 11,12,13,ప్యాకేజీల కింద ఉన్న మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ ప్రాజెక్టులు ఏ విధంగా పూర్తయ్యాయో కెటిఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోని రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ,రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఇళ్లు కట్టుకోవడానికి 5లక్షల నగదు, పెన్షన్‌దారులకు 4వేల ఫించన్ , కౌలు రైతులకు రైతుబంధు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని కోరారు. గత ఎన్నికలలో నియోజకవర్గంలో అత్యధికంగా 95 శాతం ఓట్లు తనకు మద్దతుగా ఓట్లు వేసిన కొత్తపల్లి గ్రామస్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్శరాములు, గ్రామశాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, నాయకులు గుర్రం రాజుగౌడ్, పంతం సురేష్, ఒరుగంటి నర్సింలు, గంగి స్వామి, శ్రీనివాస్, నాగపురి దేవాగౌడ్, విఠల్‌గౌడ్, వంగ శ్రీనివాస్‌రెడ్డి, ఏదుల్, మహిపాల్‌రెడ్డి, నర్సాగౌడ్, లచ్చయ్య, రవీందర్‌గౌడ్, కిషన్‌రెడ్డి, తిరుపతిరెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. కొత్తపల్లి, రాజుపేట, గంభీరావుపేట గ్రామాలకు చెందిన పెద్ద ఎత్తున గ్రామస్థులు ఈ సందర్భంగా కెకె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం

– కాంగ్రెస్‌లో చేరిన వంద మంది యువకులు

వేములవాడ, (ప్రభాతవార్త).



కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అందరికీ ఆది కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత ఒక కెసిఆర్ కుటుంబమే లబ్ది పొందిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వల్ల ప్రజలు విసుగు చెందారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగుల పై వేధింపులకు ఆపాలని సిడిపివో ఆఫీస్ ముట్టడి

మంథని - ప్రభాతవార్త

న్యాయమైన డిమాండ్ల సాధనకోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్దోగులను అధికారులు వేధింపులకు గురిచేయటాన్ని నిరసిస్తూ గురువారం అంగన్‌వాడీ ఉద్యోగులు సిడిపివో కార్యాలయాన్ని ముట్టడించారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ ్స జేఏసి పిలుపు మేరకు సమ్మెలో పాల్గొంటున్న వారిని సిడిపివో కార్యాలయం నుండి వేదింపులకు గురిచేయటాన్ని వారు ఖండించారు. ఈ సందర్భంగా బూడిద గణేష్, జ్యోతి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తుంటే అధికారులు సెంటర్ తాళాలను పగులగొట్టా రని నాలుగు రోజులు గడుస్తున్న వేధింపులు ఆగటం లేదన్నారు. అంగన్‌వాడీ సమ్మె పట్ల అధికారుల బెదిరింపులు ఆపాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించి వారిని పర్మినెంట్ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి పిఎఫ్ ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మెచేస్తుండగా వారిపైకి ప్రభుత్వం అదికారులను ఉసిగొలి ్ప సమ్మెను విచ్చిన్నం చేయటానికి కుట్రలు చేస్తుందన్నారు. అంగన్‌వాడీలపైన బెదిరింపులను వెంటనే మానుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వనజారాణి, శోభ, వై. సుగుణ, హరిత, కృష్ణకుమారి, స్వరూప, సులోచన,కొండమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# వినాయక నవరాత్రి వేడుకలు ప్రశాంతంగా జరిగేటట్లు చూడాలి

## - అధికారులతో ఆర్డీవో సమీక్షా సమావేశం

మంథని - ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావర్ణంలో జరుపుకునేలా అన్ని శాఖ అదికారులు సమన్వయంతో వ్యవహరించాలని మంథని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో వినాయక నవరాత్రి ఉత ్సవాలు, నిమజ్జన కార్యక్రమంపైన వివిధ శాఖల అధికారులతో పీస్ కమిటి సభ్యులతో ఆయన సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని రక్షించేవిధంగా చర్యలలు తీసుకోవాలని ఆయన సూచించారు. వినాయక మండపాల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, విద్యుత్ సరఫరాకు పర్మిషన్ తీసుకోవాలని, డిజెలు వాడటం నిషేదమని అన్నారు. మండపాల వద్ద కమిటీ సభ్యులు 24గంటలు అందుబాటులో ఉండాలని,పరిశుభ్రత పాటించే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశానికి పోలీస్, రెవెన్యూ, మున్సి పల్, విద్యుత్, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, ఆరోగ్యశాఖ, ఎంపిడివో, సింగరేణి, ఎండోమెంట్, మత్స శాఖ అధికారులు పాల్గొన్నారు.



## కాకతీయ పాఠశాలలో షీటీంపైన అవగాహన

మంథని రూరల్ - ప్రభాతవార్త

మహిళల భద్రత కోసం పోలీసులు షీం టీం గురించి గురువారం పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో వ మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాని ్న నిర్వహించారు. విద్యార్థినీలు, మహిళలు ఎటువంటి అపాయ సమయం ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొనాలని అదేవిధంగా టోల్ ఫ్రీ నంబర్ 193 06303923700 కు గాని 100కు కాల్ చేయాలని వారు సూచించారు. సైబర క్రైం నేరాల గురించి వివరిస్తూ స్మార్టు ఫోన్ వాడకంపై అవగాహన కలి ్పస్తూ రహస్య సమాచారాన్ని ఎవరికి పంపకూడదన్నారు. వాట్సప్, ఫేస్‌బుక్ డిపిలకు ఫోటోలు పెట్టుకోకూడదన్నారు. ఓటిపిలను షేర్ చేయవద్దని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఎఎస్సై మల్లారెడ్డి, కళాశాల ప్రిన్స్‌పాల్ ప్రదీప్‌రెడ్డి, డైరక్టరు ్ల రవికిరణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, స్రవంతి, షీం టీం సభ్యులు స్నేహలత, సురేష్‌తో పాటు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఓదెలలో 75వ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి ఆధ్వర్యంలో 75వ తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల గ్రామశాఖ కార్యదర్శి సూత్రాల స్వామి పార్టీ జెండాను ఎగరవేసి నినాదాలు చేశారు. అనంతరం మండల పార్టీ కార్యదర్శి మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం 5000 మంది సిపిఐ బిడ్డలు రక్త తర్పణం చేసి కరుడుగట్టిన నిజాం నవాబులను తరిమికొట్టి తెలంగాణను భారతదేశంలో విలీనం చేసి పది లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచి నిజాం నవాబును నిరంకుశ పాలన నుంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీది అని, 1947 సెప్టెంబర్ 11న రావి నారాయణ రెడ్డి, బద్ధం ఎల్లారెడ్డి, మొహిద్దీన్ పిలుపునిచ్చారు. సాయుధ పోరాటాలు ఫలితంగానే నిజాం నవాబు అంతమైందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సి ల్ సభ్యులు పల్లె గట్టయ్య, నాగేందర్, పొత్కపల్లి గ్రామశాఖ కార్యదర్శి సమ్మెట నాగేందర్, హరిపురం గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మల సదయ్య, నాంసానిపల్లి గ్రామశాఖ కార్యదర్శి సమ్మయ్య, పార్టీ నాయకులు శనిగరపు మల్లయ్య, ఎండి. పాషామియా తదితరులు పాల్గొన్నారు.




## మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో ఓదెల మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు 9 మంది డైరెక్టర్లకు ఎన్నికలు ఎన్నికల అధికారి ఎం. శ్రీనివాస్ సమక్షంలో పొత్కపల్లి ఎస్ఐ ఎన్. శ్రీధర్ పోలీస్ బందోబస్తు గా గ్రామ పోలీస్ బందోబస్తుగా గ్రామ పోలీస్ అధికారి రాజు గౌడ్ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 22 అభ్యర్థులు పాల్గొన్నారు. ఎన్నికలకు తొమ్మిది మంది డైరెక్టర్లు ఎన్నికయ్యారు. గెలుపొందిన వారిలో తూడి నరేష్ కు 112, పెండం ఓదెలుకు 88, మంద కొమురయ్య 87, తూడి ప్రవీణ్ కు 86, పసేడ్ల స్వామికి 85, పిట్టల రవీందర్ కు 81, తూడి రాజయ్య కు 80, పెండెం రాములుకు 75, మంద కృష్ణమూర్తికి 62 ఓట్లు రావడంతో ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఈ ఎన్నికలలో ప్రెసిడెంట్ ఆఫీసర్ ఎన్. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రెసిడెంట్ ఆఫీసర్ పి. సురేందర్ రెడ్డి, పోలింగ్ ఆఫీసర్స్ జి. శ్రీకాంత్, ఎండి. ఇమ్రాన్,మొయినోద్దిన్, అధికారులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## పకడ్బందీగా ఓటు నమోదు కార్యక్రమం

మంథని - ప్రభాతవార్త

ఓటు హక్కు నమోదు కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు.. గురువారం ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయిలోని తాహసీల్దార్లతో ఓటరుజాబితా పైఐన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఓటరు నమోదు ప్రక్రియ ఈనెల 19 చివరితేది అని అర్మలైన అందరికి ఓటు హక్కు ప్రక్రియలో అవకాశం కల్పించాలని నమోదైన ఓటర్లలో దివ్యాంగులను, వయోవృద్ధులను ప్రత్యేకంగా గురి ్తంచాలని ఆయన సూచించారు. రెవెన్యూ సిబ్బంది బూత్‌లెవల్ అధికారులతో సమన్వయం అవుతూ ఓటరు నమోదు ప్రక్రియను త్వరగా పూరి ్త చేయాలన్నారు. అవసరమైతే ఓటు హక్కు గురించి అవగాహన కార్యక్రమాలు నిర ్వహించాలన్నారు. ఓటుహక్కు నమోదులో ఒటర్ల శాతం పెరిగేలా చర్యలు తక్షణమేచేపట్టాలన్నారు. ఈవిషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని తాహసీల్దార్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డు అందుకున్న నాగారం సర్పంచ్

మంథని రూరల్ - ప్రభాతవార్త



స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ అవార్డు 2023ను పెద్దపల్లి జిల్లాలో నాగారం గ్రామం ఎంపిక కాగా ఈ అ వార్డును సర ్పంచ్ బూడిద మల్లేష్ గురువారం రాష్ట్ర మంత్రి ఎరబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. నాగారం గ్రామం 2వేల జనాభా కల్గిన కేటగిరిలో గ్రామానికి ఈ అవార్డును అందించారు. అవార్డు గ్రహీతలకు గ్రామాభివృద్ధికోసం వెంటనే రూ.10లక్షలను ఎంజిఎస్ఆర్ఈజి నుండి విడుదల చేయాలని మంత్రి దయాకర్‌రావు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నాగారం సర ్పంచ్‌తో పాటు పంచాయితీ కార్యదర్శిని మంత్రి శాలువతోసన్మానించారు. రాష్ట్రస్థాయిలో తమ గ్రామం అవార్డు ను సాధించినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని త్వరలో జాతీయ స్థాయిలో కూడ అవారు ్డను అందుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈవో శ్రీనివాస్, డిపివో చంద్రమౌళి, ఎన్బీఎం కన్స ల్‌టెంట్ రాఘువులు, రేణుక, ఎంపిడివో రమేష్, ఎంపివో ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగాపొలాల అమావాస్య వేడుకలు

మంథని - ప్రభాతవార్త



శ్రావణమాసంలో వచ్చే అవావాస్యను పోలాల అమావాస్యగా భావించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురువారం పోలాల అమావాస్యను పురస్కరించుకుని పట్టణంలోని భక్తులు తమ ఇండ్లలో పోచక్క తల్లికి ప్రత్యేకంగా అలంకరించి పూజ లుచేస్తారు. కుటుంబసభ్యులే కాకుండా ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ పూజలు చేస్తారు. పాడిపంటలు సంవృద్ధిగా పండాలని కోరుకుంటూ మట్టితో చేసిన ఎడ్లను, ఆవును, లేగదూడను, కామదేనువు, గోల్ల బోయడిని అందంగా తయారు చేసి పూజిస్తారు. పురాతన కాలంగా వస్తున్న సా ంప్రదాయంగా ఈ పండుగ వేడుకను నిర్వహిస్తారు. పోలాల అమావాస్య సందర్భంగా ముత్తైదువులను పేరంటాలుగా పిలిచి అన్ని రకాల కూరగాలు పిండి పదార్థాలతో పోచక్క తల్లికి నైవేద్యంగా పెట్టి బోజనం పెడుతారు. అదేవిధంగా సాయంత్రం

ధర్మపురి వార్త

# కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:

రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగవరపు కిషన్ రెడ్డిని అక్రమంగా బుధవారం అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ నిరసనగా గురువారం ఓదెల మండల కేంద్రంలోని జగదాంబ సెంటర్ లో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని ఒక రోజు ధర్నా కార్యక్రమం చేపడితే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి గంగవరపు కిషన్ రెడ్డిని అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం సరైంది కాదని, ఇది బిఆర్ఎస్ ప్రభుత్వానికే చెందుతుందని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు బొంద పెడతారని అన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మాయ మాటలు చెప్పిన కేసీఆర్ రానున్న ఎన్నికల్లో మంచి గుణపాఠం చెప్తారని నిరుద్యోగులు కంకణం కట్టుకుని ఉన్నారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి మంజూరు చేయకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. త్వరలోనే నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల



బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను గ్రామాల్లో తిరగకుండా అడ్డుకుంటామని బిజెపి ఓదెల మండల శాఖ తరపున హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల అధ్యక్షులు కొలనూర్ ఎంపిటిసి కారెంగుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ఎంబడి మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి, బుద్దె వెంకన్న, బోడకొండ సతీష్, మార్క శ్రీనివాస్, మెరుగు సారంగం, రామినేని సతీష్, రెడ్డిరాజుల సాయి పాల్గొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం

వీణవంక, ప్రభాత వార్త:



రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి లు అన్నారు. గురువారం వీణవంక మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో మండల కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మొలుగూరి సదయ్య, సీనియర్ నాయకుడు గంగాడి రాజిరెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ,... కాంగ్రెస్ పార్టీ హయంలో చేసిన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాలని అన్నారు. గ్రామస్థాయిలో బూత్ కమిటీలను నియమించాలని అన్నారు. కార్యకర్తలంతా ఏ పార్టీలకు భయపడకుండా పనిచేయాలని, మీకు అండగా మేముంటామని, కార్యకర్తలు విభేదాలు విడనాడి గెలుపు కోసం అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

- నూతనంగా ఎన్నికైనా అధ్యక్షునికి సన్మానం. నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన చింతల రాజిరెడ్డి అలియాస్ శ్యామ్ సుందర్ రెడ్డి ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.... నా నియామకానికి కృషి చేసిన నియోజకవర్గ ఇంచార్జీ వెంకట్, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, పిసిసి సభ్యుడు భగవాన్ రెడ్డి, సీనియర్ నేత రాజిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థిగా బల్మూరి వెంకట్ నే ప్రకటిస్తుందని అతని గెలుపు కోసం మనమంతా కష్టపడి గెలుపు కోసం పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోతారంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం పోతారం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆశీర్వాదం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ పార్టీ నుండి 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ



సర్పంచ్ గంగయ్య, మాజీ ఎంపిటిసి గంగాధర్, అరుణ్, విరమల్లు గౌడ్, రాజిరెడ్డి, మారంపల్లి గంగాధర్, శనిగరపు తిరుపతి, ముత్యం శంకర్, సతీష్ రెడ్డి, లక్ష్మణ్ చారి, రామాంజనేయులు, శ్రీనివాస్, వినయ్, కొలకాని మారుతి, పొన్నం మల్లేశం, హుస్సేన్, జలం రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, కిషన్ రెడ్డి, మోహన్, లక్ష్మణ్, స్వామి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఎన్నికలు వాయిదా వేసే కుట్ర జరుగుతోంది

## ఎఐటియుసి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో ఎన్నికలు వాయిదా వేసే కుట్ర జరుగుతోందని ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్‌లు ఆరోపించారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో ఆరవ సారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరేండ్లు కావస్తుందని, కాలపరిమితి ముగిసినా కూడా ఒకే యూనియన్ గుర్తింపు కొనసాగడం అన్యాయమని అన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియగా జరగాల్సిన ఎన్నికల గురించి ఎఐటియుసి యూనియన్ కోర్టును ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగేంత వరకు అన్ని కార్మిక సంఘాలకు తక్షణమే




సమాన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, గౌతం గోవర్ధన్, ఎం.ఎ.గౌస్, తాని రాజబాబు, బుర్ర భాస్కర్, పడాల కనకరాజు, కొండ్ర రాజయ్య, లక్ష్మినారాయణ, మోరే సమ్మయ్య, బూడిద మల్లేష్, కాలువ జగన్, జైపాల్ రెడ్డి, నస్పూరి గట్టయ్య, తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

# చందనాపూర్ గ్రామస్తులతో సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస రావు, సిఐ వేణుగోపాల్ చందనాపూర్ గ్రామస్తులతో గురువారం సమావేశం నిర్వహించారు. జిడికె 11వ గని పనుల పురోగతి నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగుండా ఎస్సీ కాలనీలోని నిర్మాణాలను తొలగించేందుకు, అక్కడ ఉన్న వివిధ సామాన్లను తరలించేందుకు తదితర విషయాలపై చర్చించారు. చట్టపరంగా రావాల్సిన నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, మిగతా కోరికల మేరకు రావాల్సిన వాటిని రెవెన్యూ అధికారులు, ఆర్అండ్ఆర్ అధికారులు సంప్రదింపులు జరుపుతున్నామనితెలిపారు. వెంటనే గ్రామాన్ని ఖాళీ చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామస్తులు తమకు సహకరించాలని కోరగా, వారు



సానుకూలంగా స్పందించి, గ్రామాన్ని ఖాళీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు బాలసుబ్రహ్మణ్యం, ఆంజనయ ప్రసాద్, సర్పంచ్‌లు దాసరి శంకర్, జగన్నాథుల హరీష్, నడిపల్లి సాగర్ రావు, రవీందర్, ఒదెలు, సంపత్, మహేష్ తదితరులున్నారు.

# సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కొండ గణేష్

సైదాపూర్, ప్రభాత వార్త:



గురువారం సైదాపూర్ మండలంలో అందుబాటులో ఉన్న సర్పంచులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటి వరకు ఉన్న సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చందా శ్రీనివాస్ (సైదాపూర్ సర్పంచ్) ను తొలగించి కొత్తగా కొండ గణేష్ వెన్కెపల్లి సర్పంచ్ ను ఏకగ్రీవంగా సైదాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా సర్పంచులు తీర్మానం చేశారు. నేటి నుండి సైదాపూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కొండ గణేష్ ను కొనసాగాలని కోరారు. అందుబాటులో లేని సర్పంచులు సెల్‌ఫోన్ ద్వారా మాట్లాడి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా కొండ గణేష్ మాట్లాడుతూ.... సైదాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం దిష్టి బొమ్మ దహనం

పెగడపల్లి - ప్రభాతవార్త :

రుద్యోగ భృతి కోసం హైదరబాద్‌లో శాంతియుతంగా ధర్నా చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని అక్రమంగా ఆరెస్ట్ చేసినందుకు నిరసనగా పెగడపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. అక్రమ ఆరెస్టులు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి, బతికపల్లి ఎంపిటీసీ సభ్యులు చింతకింది అనసూయ, జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తూరి బాబు, బీజెవైఎం మండల అధ్యక్షులు చింతకింది కిషోర్, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, గట్టయ్య, రాచర్ల అంజి, కాకల్ల సతీష్, తడగండ అంజయ్య, బోగ లతీష్, అనీల్, హరీష్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై యుద్ధభేరీ మోగిద్దాం

**- కాంప్రమైజ్, కుమ్మక్కు రాజకీయాలకు నేను వ్యతిరేకం**
**- ఎంపీ బండి సంజయ్‌కుమార్**





**కరీంనగర్,ప్రభాతవార్త:** ఇకపై కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంపైనే ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ చెప్పారు. అందులో భాగంగా ఎక్కువ సమయం ఈ నియోజకవర్గానికే కేటాయిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ దమ్ము చూపిద్దామని, పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంటామని అన్నారు. గురువారం కరీంనగర్‌లోని ఈఎన్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నేతలతో సంస్థాగత బలోపేతంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ రాష్ట్రమంతా తిరగాల్సి రావడంతో కరీంనగర్ పార్లమెంట్‌కు ఎక్కువ సమయం కేటాయించలేక పోయిన అని, ఇక నాకిప్పుడు ఏమి పని లేదని, నేను ఇక కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే ఉంటా, బీజేపీ దమ్మేంటో చూపిస్తా, ఎక్కువ సమయం పార్లమెంట్‌కే ఇస్తా, పార్టీ ఆదేశిస్తే కరీంనగర్‌తోపాటు ఎక్కడైనా పోటీ చేస్తా అని అన్నారు. ఇక నుండి మీరంతా టైం ఇవ్వాలని, డబ్బు ఎన్నటికీ శాశ్వతం కాదని, డబ్బులకు ఆశపడితే జనం మనసులను గెలవలేరని, బ్లాక్ మెయిల్ చేసే రాజకీయాలను వెరవను, త్యాగాలను వెనుకాడని జిల్లా ఇది అన్నారు.. జమిలి ఎన్నికలొస్తాయా? అసెంబ్లీ ఎన్నికలొస్తాయా? అనే దానిపై సంబంధం లేకుండా నిరంతరం ప్రజల్లో ఉండాలని సూచించారు. ఇప్పుడు అధ్యక్ష పదవి లేదు కాబట్టి రాబోయే ఎన్నికల్లో గెలిచి కరీంనగర్ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. నాకు వేరే ఆశలేదని, నాకు లాబీయింగ్ చేతకాదని, నేనెరవనీ మోసం చేయనని, ఎవరినైనా మోసం చేస్తే, మన కుటుంబాలకు కూడా ఆ పాపం తగులుతుందని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలను బీజేపీ గెల్చుకోవాలని, ఎందుకంటే బీఆర్ఎస్ పట్ల తీవ్రమైన వ్యతిరేక నెలకొందని, కాంగ్రెస్ ఊసే లేదని, ఇకపై ఎవరి నియోజకవర్గంలో వాళ్లు బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 16న బైక్ ర్యాలీల నిర్వహించాలని, తెలంగాణ పోరాట యోధుల చరిత్రను పుస్తకాలల్లో పాఠ్యాంశంగా మార్చాలని, పోరాట యోధుల ప్రాంతాలను స్మృతి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఈనెల 17న ఉదయం అన్ని పోలింగ్ కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగరవేయాలని, అనంతరం పరేడ్ మైదానంలో జరిగే అమిత్ షా అందరూ హాజరుకావాలని, 17న విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కేంద్రం విశ్వకర్మలకు ప్రకటించిన ప్యాకేజీని జనంలోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సుద్దాల దేవయ్య, బొడిగె శోభ, జిల్లా ఇంచార్జి మీసాల చంద్రయ్య, మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పాపారావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావు, బొమ్మ శ్రీరాం, ఎర్రం మహేష్, మండలాధ్యక్షులు, జిల్లా ఆఫీస్ బేరర్స్, జిల్లా ఇంచార్జిలు హాజరయ్యారు.

# గవర్నర్ తమిళసై కార్మికుల పక్షపాతి

**- ఎంపి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్,ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుకు గవర్నర్ తమిళసై గురువారం ఆమోదం తెలపడం హర్షణీయమని తెలిపారు. బుధవారం కరీంనగర్‌లోని తన నివాసం వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. గవర్నర్ తమిళసై కార్మికుల పక్షపాతి అని స్పష్టం చేశారు. కార్మికులకు భవిష్యత్తులో ఏ ఇబ్బంది రాకూడదనే ఉద్దేశంతోనే ఆ బిల్లును పూర్తిగా అధ్యయనం చేసి అందులోని లోపాలను ఎత్తి చూపారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ విషయాలు జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్ర గవర్నర్‌కు లేనిపోని దురుద్దేశాలు ఆపాదిస్తూ కించపర్చే కుట్రకు తెరలేపారని విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల్లో లేనిపోని అపోహలు సృష్టించారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం తూతూ మంత్రంగా బిల్లును రూపొందించి, ఎన్నికలయ్యాక కార్మికులను రోడ్డున పడేయాలనుకున్న కేసీఆర్ కుట్రను అడ్డుకుని బిల్లులోని లోపాలను సరిదిద్దేలా చేసిన గవవర్నర్‌కు ఆర్టీసీ కార్మికుల పక్షాన కృతజ్ఞతలు సంజయ్ తెలియజేశారు. తక్షణమే ఆర్టీసీ విలీన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించి, కేసీఆర్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

## మహిళల, బాలల హెల్ప్ లైన్ సేవలు మరింత విస్తృతంగా అమలు

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**
**- మహిళ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలపై సమీక్ష**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో మహిళల, బాలుర సంక్షేమానికి సంబంధించిన హెల్ప్‌లైన్ సేవలు మరింత విస్తృతంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మహిళ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ పని తీరుపై సమీక్షించారు. మహిళ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖీ కేంద్రం, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, డిస్ట్రిక్ట్ హెడ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ విభాగాల అందిస్తున్న సేవలు వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. మహిళ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే వివిధ విభాగాల ద్వారా ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల నివారణకు కృషి చేయాలని అన్నారు. మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098లను విస్తృత ప్రచారం కల్పించాలని, మహిళలకు తమ హక్కులపై అవగాహన కల్పించాలని, ఎక్కువ సంఖ్యలో హెల్ప్‌లైన్‌లను సంప్రదించే విధంగా విస్తృతంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# రామగుండం భాజాపాలో జోష్ లేదు

**- కాంగ్రెస్ - బిఆర్ఎస్ పార్టీల పోటా పోటీ ప్రచారం**
**- టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న 20 మంది కూడా కనిపిస్తలేరు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో భారతీయ జనతా పార్టీలో హోష్ లేదు జోష్ లేదు. రాష్ట్రంలో ప్రధాన ప్రత్యామ్నాయం భాజాపా అని ఈ సారి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయిలో ఉన్న ప్రధాన ముఖ్య నేతలు చేస్తున్న వ్యాఖ్యలు రామగుండంలో వర్తించవా అని విశ్లేషకులు భావిస్తున్నారు. రామగుండం నియోజక వర్గంలో మొన్నటి వరకు జరిగిన దరఖాస్తుల స్వీకరిస్తే రామగుండం నియోజక వర్గం నుంచి దాదాపు 20 మంది నాయకులు హైదరాబాద్ పార్టీ కార్యాలయానికి వెళ్లి పార్టీ టికెట్ కావాలని దరఖాస్తులు చేసుకున్నారు. మరి ఆ ఇరవై మంది నాయకులు కూడా ఇక్కడ పెద్దగా కనిపిస్తలేరు. ఒక్క మాటలో చెప్పాలంటే బిజెపి నుంచి ఇరవై మంది దరఖాస్తులు చేశారంటే నమ్మలేని విధంగా ఉంది. రామగుండంకు కేంద్ర బిందువు అయిన గోదావరిఖని ప్రాంతంలో ప్రధాన రాజకీయ పార్టీలు అయిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రచారం ఇప్పుడే హోరా హోరీగా నడుస్తుంది. ఈ రెండు పార్టీలు ఫ్లెక్స్‌లు, హోర్డింగ్‌లు, వాల్ రైటింగ్‌లు మొత్తం వాతావరణం ఎన్నికలు ఇప్పుడు జరుగుతున్న విధంగా ఉంటే ఇంకా మరో మాట చెప్పాలంటే పోటా పోటీగా స్వంత పార్టీల వారు కూడా పోటీ ప్రచారం చేస్తుంటే బిజెపి మాత్రం ఘాడ నిద్రలో ఉన్నట్లు కనిపిస్తుంది. రాజకీయ నాయకుల అలజడి చూస్తుంటే బిజెపి నాయకులు అవాక్కవుతున్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుందని, ఇతర పార్టీల అభ్యర్థులు ప్రజలను కలవడంతో బిజి బిజిగా ఉన్నారు. ఇక బిజెపి నాయకులు మాత్రం గెలువు మాదే అనే విధంగా ఉన్నారు. పై రెండు ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీలలో చేరికలు ఇదంతా సందడే సందడిగా హడావుడి వారుంటే బిజెపి నాయకులు మాత్రం నిద్రలో ఉన్నట్లు కనిపిసు_ంది. పార్టీ ఇప్పటికైనా నాయకులను ఉత్సాహ పరిచి, పార్టీ ప్రచారం వేగవంతం చేస్తే బాగుంటుందని పార్టీ సీనియర్ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# సిరిసిల్ల పోలీస్ ట్రాఫిక్ ఆంక్షలు

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పబ్లిక్ మీటింగ్ నిమిత్తం పోలీస్ ట్రాఫిక్ ఆంక్షలు,ట్రాఫిక్ డైవర్షన్‌లను ఏర్పటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో టెట్ పరీక్ష ఉన్న అభ్యర్థులు ఉదయం 9.30 నుండి 12.గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుండి 5గంటల వరకు ఉన్నందున ట్రాఫిక్ అంక్షలు ఉన్నందున చెప్పిన సమయం కన్న గంట ముందే పరీక్ష కేంద్రాలను చేరువుకోవాలని అన్నారు.మొదటి పరీక్ష అయినపోయిన తరువాత పరీక్ష కేంద్రాలకు దూరంగా వెళ్లకుండా పరీక్ష కేంద్రాల వద్దే ఉండాలని అన్నారు.

**కృతజ్ఞత ర్యాలీకి వచ్చే వారికి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి...** కృతజ్ఞత ర్యాలీకి వచ్చే వారికి ట్రాఫిక్ నిబందనాలు పాటించాలని ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. ఎల్లరెడ్డి పేట రూట్ నుండి మీటింగ్స్ వచ్చే వారు కొత్త బస్టాండ్ ప్రాంతంలో వాహనాలు నిలిపి మీటింగ్ స్థలాన్ని చేరుకోవచ్చు అని అన్నారు. వేములవాడ రగుడు రూట్ నుండి వచ్చే ప్రజల చంద్రంపేట్ వద్ద కళ్యాణ లక్ష్మి గార్డెన్ వద్ద వాహనాలు నిలిపి మీటింగ్ రావాలని సూచించారు. తంగళపల్లి రూట్ నుండి మీటింగ్ ప్రదేశానికి వచ్చే ప్రజలు పద్మనాయక పంక్షన్ హాల్ బతుకమ్మ ఘట్ వద్ద పార్కింగ్ చేసుకోవాలని అన్నారు. రగుడు నుండి వెంకటపూర్ బైపాస్ రూట్ రగుడు నుండి తంగళపల్లి రూట్ బైపాస్ ఓపెన్ ఉంటుందని తెలిపారు. ప్రజలు,పరీక్ష కేంద్రాలకు వచ్చే వారు అంక్షాలు పాటించాలని అన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ గురువారం పెద్దపల్లి తహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ధరణి, ప్రభుత్వ ఉత్తర్వు 58, 59 ప్రజవాణి, ఇతర సమస్యలపై వచ్చిన దరఖాస్తులపై సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్‌లో ధరణి సహాయ కేంద్రం ఏర్పాటు చేసి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయడం జరుగుతున్నదని, దరఖాస్తుదారుల సందేహాలను, ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ పూర్తి సమాచారం అందించాలని, ఆన్‌లైన్‌లో సరైన ధరణి మాడ్యూల్స్‌లోదరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించా, ఫిజికల్ పొజిషనల్‌లో ఎవరు ఉన్నారో చూడాలని, భూమిపై హక్కు ఎలా సంక్రమించింది. రిజిస్ట్రేషన్, టైటిల్ పాస్ బుక్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రాజ్‌కుమార్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులున్నారు.

